సాక్షి 24|7
కర్నూలు
ఆదివారం 13-8-2017



గోస్పాడు రోడ్‌షోలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల గుర్తు సీలింగ్ ఫ్యాన్‌ను చూపుతున్న ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి

రైతు మోములో చిరునవ్వుతోనే..

నిజమైన అభివృద్ధి

- గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు
- చంద్రబాబు వాగ్దానాలకు మోసపోవద్దు
- నంద్యాల అభివృద్ధిని నాకు వదిలేయండి
- రోడ్‌షోలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- కాడి పట్టిన జననేత
- నాల్గవ రోజు పర్యటనకు పోటెత్తిన జనం
- అడుగడుగునా నీరాజనం

సాక్షి బృందం, నంద్యాల :

'అభివృద్ధి అంటే రెండు, మూడు కి.మీ. మేర భవనాలను కూల్చివేయడం కాదు. ప్రతి రైతన్న చిరునవ్వుతో ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి' అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా నాల్గో రోజు శనివారం గోస్పాడు మండలంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన ప్రసంగించారు. మూడేళ్లుగా టీడీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదని, నేడు మిర్చి పంట వేసేందుకు కూడా రైతులు ధైర్యం చేయలేని పరిస్థితి ఉందని

మిగతా 2వ పేజీలో ▶

నేడు నంద్యాల పట్టణంలో జగన్ పర్యటన

వివరాలు 2లో ▶

సీఆర్‌పీలపై అధికార ఒత్తిళ్లు

- కేంద్ర ఎన్నికల సంఘానికి చేరిన ఫిర్యాదులు
- ఆధారాలతో సహా అందజేత?
- విచారణలో తేలితే తీవ్ర చర్యలు
- నంద్యాలలోనే ఓ ఉన్నతాధికారి తిష్ట

సాక్షి ప్రతినిధి, కర్నూలు:

కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ)లపై అధికార పార్టీ నేతలు తెస్తున్న ఒత్తిళ్ల వ్యవహారం ఇప్పుడు నేరుగా కేంద్ర ఎన్నికల సంఘానికి చేరినట్టు తెలుస్తోంది. తమ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యుల ఓట్లను అధికార పార్టీకి వేయించాలని వీరిపై ఒత్తిళ్లు వస్తున్నాయి. లేనిపక్షంలో ఉద్యోగాలు తీసివేస్తామని కూడా

మిగతా 2వ పేజీలో ▶

రైతు మోములో చిరునవ్వుతోనే నిజమైన అభివృద్ధి

▶ మొదటి పేజీ తరువాయి

వివరించారు. మిర్చితో పాటు పసుపు, కంది, వరి, పెసర, శనగ పంటలకు సైతం గిట్టుబాటు ధర లేదన్నారు. ఏ ఒక్క రైతునూ ఆదుకోని టీడీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తామొస్తే కేసీ కెనాల్ కింద రెండు పంటలకు సాగునీరు అందించి తీరతామని స్పష్టం చేశారు. గుండ్రేవులను పూర్తి చేస్తామన్నారు. ప్రతి రైతన్న పంటలు సమృద్ధిగా పండించి చిరునవ్వులు చిందించాలన్నారు. మూడేళ్లుగా కరువు పరిస్థితులతో పంటలు పండుతాయో,లేదోనన్న ఆందోళన రైతుల్లో నెలకొందని, కేసీకి నీరు వస్తాయో, లేదోనని పంట వేసుకునేందుకు కూడా వెనకడుగు వేస్తున్నారని చెప్పారు.

కాడి పట్టిన జననేత

ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గోస్పాడు మండలంలోని యాళ్లూరు గ్రామ శివారులో కాడి పట్టారు. గ్రామానికి చెందిన బోదం చంద్రశేఖర్‌కు చెందిన పొలంలో కాడిపట్టి దున్నారు. ఈ సందర్భంగా రైతులు కేకలు వేస్తూ హర్షధ్వానాలు చేశారు. 'జగనన్న వచ్చాడు.. వర్షం వస్తుంది.. పంటలు పండుతాయం'టూ హర్షం వ్యక్తం చేశారు.

సీఎంను ప్రశ్నిస్తే తప్పా?

'ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే తప్పా? మూడేళ్ల క్రితం కర్నూలులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్నో హామీలిచ్చి నేడు వాటన్నింటినీ విస్మరించారు. వాటిపై ప్రశ్నిస్తే తప్పా? అడిగితే కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. నంద్యాల ఎన్నికల సందర్భంగా చిన్నచిన్న కార్యకర్తలను సైతం భయాందోళనకు గురి చేసేలా పోలీసులను ఉపయోగిస్తున్నార'ని వైఎస్ జగన్ మండిపడ్డారు.

బియ్యం మాత్రమే ఇస్తున్నారు

'రేషన్ షాపుల్లో నిరుపేదలకు గతంలో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు పంపిణీ జరిగేవి. ప్రస్తుతం బియ్యం తప్ప ఏ ఇతర సరుకులూ ఇవ్వడం లేదు. దీంతో పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. తప్పుడు హామీలిస్తూ ముందుకు సాగుతోంద'ని దుయ్యబట్టారు.

బస్సు సౌకర్యం కావాలని కోరిన విద్యార్థులు

యాళ్లూరు గ్రామ రోడ్‌షోలో విద్యార్థులు జగన్‌ను చూసి పెద్దఎత్తున కేరింతలు కొట్టారు. అనంతరం తమకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలంటూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోస్పాడులోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న సునీత, సుభద్ర, సుప్రజ, ఉషా, శిరీష, అనంతలక్ష్మి తదితర విద్యార్థినులు మాట్లాడుతూ తమ గ్రామం నుంచి రోజూ 200మంది విద్యార్థినులు ఆదర్శ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలలకు వెళ్తున్నట్లు తెలిపారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ఎంతో ఇబ్బంది పడుతున్నామని వివరించారు. జగన్ మాట్లాడుతూ గ్రామంలో ఏడు వేలకు పైగా ఓట్లు ఉన్నాయని, ఇంత జనాభా కలిగిన ఈ గ్రామానికి ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పించకపోవడంశోచనీయమని అన్నారు.

పోటెత్తిన జనం

వైఎస్ జగన్ నాల్గోరోజు రోడ్‌షోకు జనం పోటెత్తారు. ప్రతి పల్లెలోనూ నీరాజనం పలికారు. ఉదయం 9.30 గంటలకు గోస్పాడు మండలం ఒంటివెలగల నుంచి రోడ్‌షో ప్రారంభమైంది. గజమాలలతో, రహదారి వెంట పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. గోస్పాడు, శ్రీనివాసపురం, ఎం.కృష్ణాపురం, యాళ్లూరు గ్రామాల్లో జనం పోటెత్తారు. చంద్రబాబు హామీలను గుర్తు చేస్తూ, వీటిని నెరవేర్చారా అని జగన్ అడిగినప్పుడు.. రెండు చేతులూ పైకెత్తి 'లేదు.. లేదు' అని సమాధానమిచ్చారు. చంద్రబాబు తప్పుడు హామీలు నమ్మి మరోసారి మోసపోవద్దని నంద్యా నియోజకవర్గ ప్రజలకు జగన్ మోహన్‌రెడ్డి సూచించారు.



గోస్పాడు రోడ్‌షోకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

2019 కురుక్షేత్ర సంగ్రామానికి నంద్యాల నాంది కావాలి

నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పే 2019 కురుక్షేత్ర సంగ్రామానికి నాంది కావాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గోస్పాడు రోడ్‌షోలో ఆయన ప్రసంగిస్తూ నంద్యాల అభివృద్ధి తన లక్ష్యమని, జగన్ మాట ఇస్తే మడమ తిప్పరని, పులివెందులలా అభివృద్ధి చేస్తానని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి, సీఈసీ సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి, పీపీనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వ్యక్తిత్వ వికాస శిక్షణ

కర్నూలు(హాస్పిటల్): విద్యార్థుల్లో అనవసర భయాందోళనలు తొలగించేందుకు ఈ నెల 13వ తేది నుంచి ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వ్యక్తిత్వ వికాస నిపుణులు శివప్రసాద్ శనివారం ప్రకటనలో తెలిపారు. కృష్ణానగర్‌లోని సెంటర్‌లో జరిగే ఈ శిక్షణ తరగతులు 8, 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న పది మంది విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. వివరాలకు సెల్: 9494049124 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

సీఆర్‌పీలపై అధికార ఒత్తిళ్లు

▶ మొదటి పేజీ తరువాయి

అధికార నేతలు బెదిరింపులకు దిగుతున్నారు. సీఆర్‌పీలపై వస్తున్న ఒత్తిళ్లు, ఫోన్లలో బెదిరింపులతో పాటు మరిన్ని ఆధారాలను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ఈ ఆధారాలను పరిశీలించిన అనంతరం ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. మరోవైపు పొదుపు సంఘాలను పర్యవేక్షించే ఉన్నతాధికారి ఒకరు గత నెల రోజులలో చాలావరకు నంద్యాలలోనే మకాం వేసి దగ్గరుండీ మరీ కథ నడిపిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపైనా ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లినట్టు సమాచారం.

ఉద్యోగాలు పోతాయ్!

తమ పరిధిలోని మహిళా సంఘాలకు పొదుపుపై అవగాహన కల్పించడం, రుణాలను సద్వినియోగపర్చడం సీఆర్‌పీల బాధ్యత. అయితే, నంద్యాలలో మాత్రం వారికి కొత్త పని వచ్చి పడింది. ఉప ఎన్నిక నేపథ్యంలో మహిళా సంఘాల సభ్యులను అధికార పార్టీ ప్రచారానికి పంపడం కూడా వీరు చేయాల్సి వస్తోంది. వారి పరిధిలోని మహిళా సంఘాలతో సమావేశమై.. అధికార పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేయాలంటూ టీడీపీ నేతలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఒక వేళ తమ మాట వినకపోతే ఉప ఎన్నిక ముగిసిన మరుక్షణమే ఉద్యోగాల నుంచి తీసేస్తామని బెదిరిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో అనేక మంది సీఆర్‌పీలు మనోవేదనకు గురవుతున్నారు. అదేవిధంగా నేరుగా ఫోన్ చేసి కూడా బెదిరిస్తుండడంతో హడలెత్తిపోతున్నారు. ఈ బెదిరింపుల పర్వంపై కొందరు ఆధారాలతో సహా నేరుగా ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకునే అవకాశముంది.

ఉన్నతాధికారి తిష్ట!

మహిళా సంఘాల వ్యవహారాలను రాష్ట్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన ఓ ఉన్నతాధికారి నంద్యాలలోనే మకాం వేసినట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత నెల రోజుల వ్యవధిలో ఎక్కువ రోజులు నంద్యాలలోనే తిష్ట వేసినట్టు తెలుస్తోంది. ఆయన స్థాయికి మించిన ఈ పోస్టును అధికార పార్టీ ప్రాపకంతో దక్కించుకున్నారని సమాచారం. దీంతో అధికార పార్టీకి సహాయం చేసేందుకు నిబంధనలకు విరుద్ధంగా నంద్యాలలోని అధికారులు, ఉద్యోగులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారపార్టీ నేతలతో పాటు ఉన్నతాధికారి కూడా ఒత్తిళ్లు తెస్తుండటంతో సీఆర్‌పీలు నలిగిపోతున్నారు. ఈ వ్యవహారంపైనా నేరుగా కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లినట్టు తెలుస్తోంది. నంద్యాల ఉప ఎన్నికపై ఇప్పటికే ఎన్నికల సంఘం పరిశీలకులు నిశితంగా గమనిస్తున్నారు. తాజా ఫిర్యాదుల నేపథ్యంలో బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.

నేడు నంద్యాల పట్టణంలో జగన్ పర్యటన

సాక్షి బృందం, నంద్యాల: ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదో రోజు ఆదివారం నంద్యాల పట్టణంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరువెంకటరెడ్డి, పార్టీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు శ్రీనివాస సెంటర్‌లో ప్రసంగిస్తారు. అనంతరం వెంకప్ప అంగడి మీదుగా బాలాజీ కాంప్లెక్స్, పైప్‌లైన్ రోడ్, సింగ్ కాలనీ, ఫరూక్‌నగర్, చౌరస్తా వరకు రోడ్‌షో నిర్వహిస్తారు. అక్కడి నుంచి ఫరూక్ నగర్, ఎన్ఆర్ఎస్ మూర్తి హాస్పిటల్, స్కావెంజర్స్, బాల్కొండహాల్, సంచిబట్టల సందు మీదుగా రోడ్‌షో కొనసాగుతుందని తెలిపారు. వెంకటేశ్వరదేవాలయం సెంటర్, గుడిపాటి గడ్డ సెంటర్, మేడం వారి వీధి, జుమ్మామసీదు, గాంధీచౌక్ మీదుగా కల్పనా సెంటర్, ఫళాని కూల్‌డ్రింక్స్ సందు, ముల్లాన్‌పేట వరకు రోడ్‌షో కొనసాగుతుందని వెల్లడించారు. అనంతరం బైర్మల్‌వీధి, మున్సిపల్ హైస్కూల్ సెంటర్, చాంద్‌బాడ మీదుగా రోడ్‌షో నిర్వహిస్తారని వారు వివరించారు.

కంప్యూటర్ల చోరీ నిందితుల అరెస్టు


నిందితులు, స్వాధీనం చేసుకున్న కంప్యూటర్లు, సెల్‌ఫోన్లతో సీఐ, ఎస్‌ఐ

పాములపాడు: వేంపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లు చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కృష్ణయ్య తెలిపారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న రాత్రి పాఠశాలలో 4 మానిటర్లు, ఒక సీపీయూను దొంగిలించారన్నారు. అదే గ్రామానికి చెందిన యువకులు శివనాయక్, బక్కన్న చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఈ నెల 8న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షాలిసాహెబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. కేసును తక్కువ సమయంలో ఛేదించిన ఎస్‌ఐ సుధాకరరెడ్డి, పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. నిందితుల్లో ఒకరైన శివనాయక్ నేర చరిత్ర కలిగిన వ్యక్తి అన్నారు. గతంలో మైదుకూరు, గిద్దలూరు ప్రాంతాల్లో పిట్‌ప్యాకెటింగ్‌కు పాల్పడిన కేసులు ఉన్నాయన్నారు. అతని కుటుంబంలో అన్న రామచంద్రనాయక్, అక్క రాంబాయి కూడా నేరచరిత్ర కలిగిన వారే నన్నారు. దొంగిలించిన కంప్యూటర్లు గ్రామంలోని గుడి వద్ద3, పొలంలో ఒకటి ఉంచారన్నారు. అంతే కాకుండా వారి వద్ద నుంచి 3 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రూ.50వేల విలువ చేసే వస్తువులు రికవరీ చేసినట్లు తె లిపారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించి, నిందితులను అరెస్టు చేయడం పట్ల పోలీసులను అభినందించారు.

భారీ మెజార్టీయే లక్ష్యం

- ప్రజలు మా వైపే ఉన్నారు
- వైఎస్సార్‌సీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి




వృద్ధురాలిని ఓటు వేయాలని కోరుతున్న అనంత వెంకటరామిరెడ్డి, చిత్రంలో సజ్జల రామకృష్ణారెడ్డి, (ఇన్‌సెట్‌లో) పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి, అనంత, విశ్వేశ్వరరెడ్డి

నంద్యాల: ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఎప్పుడో ఖాయమైపోయిందని, భారీ మెజార్టీ కోసం చూస్తున్నామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 15వ వార్డులో అనంతపురం మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. శిల్పా మోహన్‌రెడ్డికి ఓటేయాలని ఓటర్లను కోరారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎన్నికలో గెలవడానికి తెలుగుదేశం పార్టీ దిగుజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు. ఇక్కడి ప్రజలు ప్రలోభాలకు లొంగే పరిస్థితి లేదని, వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేందుకు నిర్ణయించుకున్నారన్నారు. భారీ మెజార్టీతో శిల్పా మోహన్‌రెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రోడ్ షోలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు తమ పార్టీకి భయం లేదన్నారు. మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నిక రావడంతోనే చంద్రబాబుకు నంద్యాల అభివృద్ధి గుర్తుకు వచ్చిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో తమను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని సుద్దలపేట కాలనీ బుడగజంగాలు కోరారు. డిమాండ్‌ను వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్తామని నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎల్ఐసీ మధుసూదన్‌రెడ్డి, బండి శాంతకుమారి, మజీద్, తిరుపతయ్య తదితరలు పాల్గొన్నారు.

కేంద్ర బలగాలను మోహరించండి

- పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు ఉండాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ ఆదేశం


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్, కర్నూలు నుంచి పాల్గొన్న కలెక్టర్, జేసీ, ఎస్పీ

కర్నూలు(అగ్రికల్చర్): ఉప ఎన్నిక జరుగుతున్న నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నంద్యాల ఉప ఎన్నిక ఏర్పాట్లుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలకు వెళ్లే నాలుగు లైన్ల రహదారి పైన, చెక్‌పోస్టుల్లోనూ అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల వరుసల నిర్వహణను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం విద్యుత్, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ర్యాంప్ ఉండాలని సూచించారు. 255 పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితాలను పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఇవ్వాలన్నారు. ఓటర్లందరికి ఓటరు స్లిప్‌లను అందజేయాలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పోలింగ్ ప్రక్రియపై పాటించాల్సిన విధి విధానాలను వివరించాలన్నారు. కర్నూలు నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ర్యాంపుల్లేని 25 పోలింగ్ కేంద్రాల్లో తాత్కాలికంగా నిర్మించామన్నారు. ఓటరు స్లిప్‌ల ముద్రణ పూర్తయిందని, ఈ నెల 17 నుంచి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తామని వివరించారు. నంద్యాల నుంచి రిటర్నింగ్ అధికారి, జేసీ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓటరు స్లిప్‌లతో పాటు ఈవీఎంల వినియోగం, వివిపిఏటీ విధానం అమలుపై ముద్రించిన కరపత్రాలు కూడా ఓటర్లకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల నియమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఇప్పటి వరకు రూ.25 లక్షల నగదు సీజ్ చేశామని వివరించారు. పెయిడ్ న్యూస్‌కు సంబంధించి పత్రికలకు 7నోటీసులు, 5 కేబుల్ టీవీలకు నోటీసులు ఇచ్చామన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా రూ.3.50 కోట్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ సీఈఓకు నివేదించారు. కర్నూలు నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ–2 రామస్వామి, డీఆర్‌ఓ గంగాధర్‌గౌడు, జిల్లా ఎస్పీ గోపినాథ్‌జట్టి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు కోర్టును సందర్శించిన హైకోర్టు జడ్జి


కోర్టు ఆవరణలో హైకోర్టు జడ్జి ఎస్‌వీ భట్, జిల్లా జడ్జి అనుపమచక్రవర్తి, తదితరులు

ఎమ్మిగనూరు రూరల్: హైకోర్టు జడ్జి ఎస్‌వీ భట్ శనివారం సాయంత్రం ఎమ్మిగనూరు కోర్టును సందర్శించారు. ఆదోని నుంచి మంత్రాలయం వెళ్తూ ఎమ్మిగనూరు కోర్టును సందర్శించిన హైకోర్టు జడ్జి ఎస్‌వీ భట్‌కు మెజిస్ట్రేట్ వాసుదేవ్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కోర్టు పరిసరాలను, బార్ అసోసియేషన్ భవానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆయన వెంట జిల్లా జడ్జి అనుపమ చక్రవర్తి, ఆదోని జడ్జి శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణరెడ్డి, కార్యదర్శి గురురాజరావు, సీనియర్ న్యాయవాదులు హక్, జగన్నాథరెడ్డి, ఏజీపీ జయన్న తదితరులు ఉన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక సూక్ష్మ పరిశీలకుడు

- కలెక్టర్ సత్యనారాయణ



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల నియోజకవర్గంలో 238 పోలింగ్ కేంద్రాలు ఉండగా అదనంగా 17 అగ్జలరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక సూక్ష్మ పరిశీలకుడిని నియమించినట్లు కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ మొదలయిప్పటి నుంచి ముగిసే వరకు కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని ఫారం–4లో నమోదు చేయాలన్నారు. పోలింగ్ ఎన్ని గంటలకు ప్రారంభమైంది..ఏసమయంలో ముగించారు..రాజకీయ పార్టీల ఏజెంట్లు ఎంత మంది వచ్చారు..సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రానికి ఎన్ని సార్లు వచ్చారు.. తదితర అన్ని విషయాలను ఫారం–4లో వివరంగా నమోదు చేయాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ కేంద్రంలో అన్ని వివరాలను నివేదిక రూపంలో సాధారణ పరిశీలకుడికి అందచేయాలన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో ఉందని వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ గంగాధర్‌గౌడ్, జెడ్పీ సీఈఓ ఈశ్వర్, కర్నూలు, ఆదోని ఆర్డీఓలు హుసేన్‌సాహెబ్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ సంస్కృతి | మంగళ రైల్వే | బుధ ప్రజావసరాలు | గురు మనకోసం | శుక్ర లైఫ్ స్టైల్ | శని షాపింగ్ | ఆది రవాణా

కర్నూలు రైల్వే సమాచారం

కర్నూలు మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్ల వివరాలు...

డోన్ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17603	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–యశ్వంతపూర్)	00.50	00.52
19301	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(ఇండోర్–యశ్వంతపూర్) మంగళవారం	02.23	02.25
15023	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(గోరఖ్‌పూర్–యశ్వంత్‌పూర్) గురువారం	02.23	02.25
12976	మైసూర్ ఎక్స్‌ప్రెస్(జైపూర్–మైసూర్)బుధ, శుక్ర వారాలు	03.41	03.43
12252	వైనగంగ ఎక్స్‌ప్రెస్(కోర్బా–యశ్వంత్‌పూర్) సోమ, శుక్ర వారాలు	05.45	05.47
12194	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(జబల్‌పూర్–యశ్వంత్‌పూర్) ఆదివారం	05:45	05:47
16004	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (నాగర్‌సోల్–చెన్నై సెంట్రల్) మంగళవారం	05:45	05:47
22684	లక్నో ఎక్స్‌ప్రెస్ (లక్నో–యశ్వంతపూర్) శనివారం	07:03	07:05
57467	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	08.10
57623	ప్యాసింజర్ (కాచిగూడ–గుంటూరు)	09:55	10:00
17615	మధురై ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మధురై) శనివారం	10:14	10:16
17606	మంగళూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మంగళూర్) మంగళ, శుక్రవారాలు	10:14	10:16
22120	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (కాచిగూడ– తిరుపతి) బుధ, శనివారాలు	11–00	11–02
12650	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్ (నిజాముద్దీన్–యశ్వంతపూర్) ఆది, సోమ, మంగళ, బుధ, శుక్ర	11:05	11:07
17023	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాద్–కర్నూలు)	12.30	–
12708	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–తిరుపతి)సోమ, గురు, శనివారాలు	13.34	13.36
57425	ప్యాసింజర్ (కాచిగూడ–గుంతకల్)	15.33	15.35
12648	కొంగు ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–కోయంబత్తూర్) గురువారం	16.08	16.10
77696	ప్యాసింజరు (కర్నూలు సిటీ–నంద్యాల) ఆది, సోమ, గురు, శుక్ర, శనివారాలు	–	17.30
16570	యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–యశ్వంతపూర్) మంగళ, గురు, శనివారాలు	18:30	18:32
57469	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	18.50
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–నాగర్‌కోయిల్) బుధవారం	19:33	19:35
17652	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–చెన్నై)	20.08	20.10
57305	ప్యాసింజర్(కాచిగూడ–గుంటూరు)	20.28	20.30
17223	హంద్రీ ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాదు–కర్నూలు సిటీ)	21.35	–
16734	రామేశ్వరం ఎక్స్‌ప్రెస్(ఓఖా–రామేశ్వరం) బుధవారం	21.50	21.52
12766	తిరుపతి ఎక్స్‌ప్రెస్(అమరావతి–తిరుపతి) సోమ, గురువారాలు	21.50	21.52
12770	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(సికింద్రాబాద్–తిరుపతి) మంగళ, శుక్రవారాలు	21.50	21.52
12785	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–బెంగుళూరు సిటీ)	22.38	22.40
57435	ప్యాసింజర్(కాచిగూడ–కర్నూలు)	23.45	–
12797	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–చిత్తూరు)	23.46	23.48

హైదరాబాదు వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17604	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కాచిగూడ)	00.37	00.39
12786	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు సిటీ–కాచిగూడ)	01.38	01.40
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్(చిత్తూరు– కాచిగూడ)	02.06	02.08
17651	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(చెన్నై ఎగ్మోర్–కాచిగూడ)	03.33	03.35
57306	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	03.55	03.57
12649	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్(యశ్వంతపూర్–నిజాముద్దిన్) ఆది, సోమ, మంగళ, గురు, శని	04:25	04:27
17224	హంద్రీ ఎక్స్‌ప్రెస్(కర్నూలు సిటీ–సికింద్రాబాదు)	–	05.30
15024	గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–గోరఖ్‌పూర్) శుక్రవారం	06.33	06.35
12647	కొంగు ఎక్స్‌ప్రెస్(కోయంబత్తూర్–నిజామొద్దీన్) సోమవారం	06.33	06.35
12251	వైనగంగ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కోర్బా)బుధ, శని వారాలు	06.33	06.35
22683	లక్నో ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–లక్నో) మంగళవారం	06:33	06:35
57436	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–కాచిగూడ)	–	07.05
57570	ప్యాసింజరు (గుంతకల్లు – కర్నూలు సిటీ)	07.30	–
57426	ప్యాసింజర్(గుంతకల్–కాచిగూడ)	08.38	08.40
17616	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(మధురై–కాచిగూడ) సోమవారం	09.23	09.25
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(నాగర్‌కోయిల్–కాచిగూడ) బుధవారం	09:23	09:25
77695	ప్యాసింజరు (నంద్యాల–కర్నూలు సిటీ) ఆది, సోమ, మంగళ, శుక్ర, శనివారాలు	10.20	–
22119	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (తిరుపతి– కాచిగూడ) గురు, ఆదివారాలు	13:02	13:04
12707	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి–నిజామొద్దీన్)సోమ,బుధ,శుక్ర వారాలు	13.02	13.04
17024	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (కర్నూలు సిటీ– సికింద్రాబాద్)	–	15.00
57624	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	15.30	15.35
57468	ప్యాసింజర్(డోన్–కర్నూలు సిటీ)	18.30	–
16003	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (చెన్నై సెంట్రల్–నాగర్‌సోల్ (షిరిడీ) ఆదివారం	19:09	19:10
16733	ఓఖా ఎక్స్‌ప్రెస్(రామేశ్వరం–ఓఖా) శనివారం	19.09	19.10
19302	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–ఇండోర్)మంగళవారం	21.52	21.54
12975	జైపూర్ ఎక్స్‌ప్రెస్(మైసూర్–జైపూర్)గురు, శనివారము	21.52	21.54
17605	మంగళూరు ఎక్స్‌ప్రెస్(మంగళూరు–కాచిగూడ) గురు, ఆదివారం	22.30	22.32
16567	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(యశ్వంగపూర్–కాచిగూడ) సోమ, బుధ, శుక్రవారాలు	22:30	22:32
12765	అమరావతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి– అమరావతి)మంగళ, శనివారాలు	23.50	23.52
12769	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(తిరుపతి–సికింద్రాబాద్) శుక్ర, సోమవారాలు	23.50	23.52
12193	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–జబల్‌పూర్) ఆదివారం	23:50	23:52

రైళ్ల రిజర్వేషన్ సమాచారం వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు 139/1345.రైల్వే లకు సంబంధించిన పూర్తి సమాచారానికి www.indianrailways.com, www.southcentralrailway.com వెబ్‌సైట్లను చూడండి. **రైల్వే ఎంక్వైరీ – 08518–220110.** **ఇ–టిక్కెట్ పొందడం ఇలా..** రైల్వే వెబ్‌సైట్ http://www.irctc.co.in ను ఓపెన్‌చేయండి. ● పేరు, పాస్‌వర్డ్, ఎంటర్‌చేసి లాగిన్ అవ్వండి. ● అప్లికేషన్‌లో మరోసారి పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి పూర్తి అడ్రస్‌తో సబ్‌మిట్ అన్న చోట క్లిక్ చేయండి. ● 'ప్లాన్ మై ట్రావెల్ అండ్ టిక్కెట్స్' కాలమ్‌ను పూర్తి చే యండి. ఈ కాలమ్ లో రూట్స్, ట్రైన్, బెర్తు, టిక్కెట్ ధర తెలుసుకొని పూర్తి చేయాలి. ● టిక్కెట్‌కు డబ్బులు చెల్లించడానికి మేకింగ్ పేమెంట్ వద్ద క్లిక్ చేయాలి. ● మీ డెబిట్ కార్డు ఉన్న బ్యాంక్ కాలమ్‌ను క్లిక్ చేసి టిక్కెట్ బుక్ చేసుకోండి. ●ఇ–టిక్కెట్ బుక్ చేసే వారు రూ.20 యూజర్ ఛార్జీ చెల్లించాలి. ● ఇ–టిక్కెట్ బుకింగ్‌కు ఫోటో ఐడెంటిటీ కార్డు వివరాలు తప్పనిసరిగా ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పూజా వేళాలు

కౌతాళం: వేకువజామున 2.30 అభిషేకం
2.45.నుంచి 3.00 వరకు మహామంగళహారతి
3.00నుంచి భక్తులకు దర్శనం
నాల్గవ సోమవారం కావడంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆదివారం రాత్రి 10గంటల వరకు భక్తులను దర్శనం కల్పించి తిరిగి తెల్లవారు జామున 3గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు.
రాత్రి 9.00 గంటలకు మహామంగళహారతి

శాశ్వత పూజలు:
బృందావన అభిషేకం–రూ1000
అష్టోత్తర శతనామార్చన– రూ500
ప్రాకారోత్సవ సేవ–రూ2500, ఆకుపూజ– రూ1000

ఆర్జిత సేవా టికెట్లు:
వివాహకట్టడి–రూ500, కళ్యాణవస్త్రం పూజ–రూ50
అష్టోత్తరము–రూ50, అభిషేకం–రూ250
ప్రాకారోత్సవ సేవ– రూ 400

ప్రత్యేక దర్శనం– రూ 10
శీఘ్ర దర్శనం –రూ 25
అతి శీఘ్ర దర్శనం–రూ100
మహామంగళహారతి– రూ 50
తలనీలాలు– రూ10
నైవేద్యం – రూ 5
గండ దీపం– రూ25
ద్విచక్ర వాహన పూజ– 25
భారీ వాహన పూజ– రూ50



రూములు బుకింగ్ కోసం
వీరేష్ సెల్ 9441336349
ఈవో మల్లికార్జునప్రసాద్ 9491000738
పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప 9553109333
ప్రదాన అర్చకుడు ఈరప్పస్వామి 9440553870
ఉపప్రదానఅర్చకుడు మహదేవస్వామి 9441336308

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



వాతావరణం

సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బిహార్ సరిహద్దు ప్రాంతాలు, తూర్పు ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలు, అస్సాం, మేఘాలయాలల్లో తీవ్రస్థాయిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జార్ఖండ్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, కొంకణ్ గోవాలల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.

కర్నూలు వాతావరణం

గరిష్టం కనిష్టం
34.4°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.9	27.7
కోల్‌కతా	30.0	27.4
బెంగళూరు	27.6	20.5
ముంబై	31.7	25.1
చెన్నై	35.4	23.9

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.3/26.5	వరంగల్	32.1/25.5
చిత్తూరు	35.2/25.0	అనంతపురం	32.1/23.6
తిరుపతి	35.2/25.0	మహబూబ్‌నగర్	32.1/23.5
గుంటూరు	34.4/26.2	మెదక్	32.0/21.6
ఆదిలాబాద్	33.8/21.5	హైదరాబాద్	31.2/22.1
నల్లగొండ	33.5/25.6	రంగారెడ్డి	31.2/22.1
ఒంగోలు	33.3/26.1	కరీంనగర్	30.6/23.4
విశాఖపట్నం	33.2/26.6	కర్నూలు	30.4/24.5
శ్రీకాకుళం	33.0/26.8	నిజామాబాద్	30.4/24.5
విజయనగరం	33.0/26.8	ఏలూరు	30.0/27.6
విజయవాడ	32.4/25.9	రాజమండ్రి	30.0/27.6
కడప	32.3/25.5	తాడేపల్లిగూడెం	30.0/27.6
ఖమ్మం	32.2/22.0	కాకినాడ	29.3/27.0

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్ట్రే




హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2




మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్ఆర్‌సర్కిల్) - 88011 83099



గూడేలను పంచాయతీలుగా గుర్తించాలి

- ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడి డిమాండ్
- నేడు,రేపు బంజారా మేధావుల సమావేశాలు

కర్నూలు(అర్బన్):

హైకోర్టు ఆదేశాల మేరకు 500 జనాభా కలిగిన గిరిజన గూడేలు, ఆవాసాలు, తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కైలాస్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎల్‌హెచ్‌పీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని లంబాడీలకు జీవించే భరోసా కల్పించే విధంగా ‘ లంబాడీ లడాయి’ పేరుతో భవిష్యత్ కార్యాచరణను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2019 సాధారణ ఎన్నికల్లో ప్రతి జిల్లాలో లంబాడీలకు కనీసం ఒక అసెంబ్లీ సీటు కేటాయించాలన్నారు. పదోతరగతి, ఆపై చదువులు చదివిన గిరిజన లంబాడీ పిల్లలకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.5 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. షెడ్యూల్డు కులాలకు ఇస్తున్న విధంగానే షెడ్యూల్డు తెగలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో గిరిజన కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఇలాంటి పలు డిమాండ్ల సాధనకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన బంజారా మేధావులతో ఈ నెల 13, 14 తేదీల్లో విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గుండాలునాయక్, యువసేన అధ్యక్షుడు ఆర్ యోగేష్‌నాయక్, నాయకులు ఈశ్వర్‌నాయక్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కైలాస్‌నాయక్

దేశసేవలో యువత భాగస్వాములు కావాలి



వృద్ధులకు స్వెట్టర్లు, మఫ్లర్లు పంపిణీ చేసిన దృశ్యం

కర్నూలు(హాస్పిటల్): దేశానికి, సమాజానికి సేవ చేసే యువత అవసరమని రిటైర్డ్ హైడ్రోజియాలజిస్ట్, సైంటిస్ట్ డాక్టర్ వీరా భావనకుమార్ అన్నారు. అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక నిర్మల్‌నగర్‌లోని మదర్‌థెరిస్సా వృద్ధాశ్రమంలో అవేక్ అచీవ్ ఫౌండేషన్, ఉమెన్ ఆర్మీ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ శిరీషారెడ్డి సహకారంతో వృద్ధులకు స్వెట్లర్లు, మఫ్లర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరాభావన కుమార్ మాట్లాడుతూ యువత శాంతికి, సేవకు వారధులుగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె. సురేఖ, ఉమెన్ ఆర్మీ డైరెక్టర్ కె. సునీత, సుందర్, రమణ, జమ్మన్న, వెంకటరాజు, మాధవి, సుజాత, చైతన్యకుమార్, కె. జమ్మక్క పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కృష్ణానగర్‌కు చెందిన పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు శనివారం వృద్ధులకు అన్నదానం చేశారు. ఆ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శివరామిరెడ్డి సతీమణి దివంగత శివలక్ష్మమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని నగర శివారులోని జగద్గురు ఆదిశంకర తపోవన వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రంగారెడ్డి, దాత శివారామిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఆంజనేయులు, బాలిరెడ్డి, రాజశేఖర రెడ్డి, గురురాజారెడ్డి, అనిమిరెడ్డి పాల్గొన్నారు.

నేడు కేసీ కెనాల్‌లో పూడికతీత

కర్నూలు (టౌన్): స్థానిక కేసీ కెనాల్‌లో పేరుకుపోయిన పూడికను ఆదివారం తీస్తున్నట్లు నగరపాలక కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథ్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల నాయకులు, సభ్యులు పూడిక తొలగింపు పనుల్లో పాల్గొనాలని కోరారు. ఇక నుంచి కెనాల్‌లో చెత్తా చెదారం, వ్యర్థ పదార్థాలు పారవేయవద్దని నగర ప్రజలను కోరారు.

ఏపీఆర్‌జేసీ అధ్యాపకురాలికి డాక్టరేట్


జె.శ్రీదేవి

కర్నూలు(అర్బన్): జిల్లాలోని ఎమ్మిగనూరు బనవాసి ఏపీఆర్‌జేసీ గురుకుల కళాశాల గణిత అధ్యాపకురాలు జె. శ్రీదేవికి తిరుపతి శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందజేసింది. గణిత విభాగం ఆచార్యులు బి. మహేశ్వరీ పర్యవేక్షణలో గ్రాఫ్‌థియరీ సబ్జెక్టులో ‘ సమ్ స్టడీస్ ఆన్ ఎడ్జ్ డామినేటింగ్ ఫంక్షన్స్ ఆఫ్ కరోనా ప్రాడక్ట్ గ్రాఫిక్స్ ఆఫ్ సైకిల్, స్టార్, పాత్ ’ అనే అంశంపై ఆమె పరిశోధన పత్రాన్ని అందించారు. శ్రీదేవికి డాక్టరేట్ రావడంతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఆధునిక విద్యా బోధనతో మంచి ఫలితాలు

ప్రొఫెసర్ సన్నీబోస్



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఐబీఎస్ ప్రతినిధులు

కర్నూలు(అర్బన్): ఆధునిక పద్ధతిలో బోధన చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని ఐబీఎస్ బిజినెస్ స్కూల్ ప్రొఫెసర్ సన్నీబోస్ అన్నారు. శనివారం స్థానిక హోటల్ సైన్ రీజెన్స్ సమావేశ భవనంలో జిల్లాలోని డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన ఫ్యాకల్టీలు, ప్రతినిధులకు నూతన బోధన పద్ధతులపై (ఫ్యాకల్టీ నాలెడ్జ్ ప్రోగ్రామ్)అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఐఎఫ్‌హెచ్‌ఈ ప్రొఫెసర్ టఠాగఠాగోష్, మార్కెటింగ్ హెడ్ సురేష్‌తకాషీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్నీబోస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా బోధనకు సంబంధించి అనేక మార్పులు వచ్చాయన్నారు. విద్యార్థుల మనోగతాన్ని దృష్టిలో ఉంచుకొని బోధన సాగించాలన్నారు. ముఖ్యంగా అధ్యాపకులు విద్యార్థులను దత్తత చేసుకొని స్నేహ పూర్వక వాతావరణంలో పాఠ్యాంశాలను బోధించాలన్నారు. ఆ సందర్భంలోనే విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయన్నారు. మూసధోరణిలో బోధన చేస్తే సరిపోదన్నారు. మార్కెటింగ్ హెడ్ సురేష్‌తకాషీ మాట్లాడుతూ ఐబీఎస్ ఎంబీఏ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదలైందని, దరఖాస్తు చేయాలనుకునే వారు www. ibsindia. org లో రిజిష్టర్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 9666570470 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

నకిలీ మందులు అమ్మితే కఠిన చర్యలు

కల్లూరు : నకిలీ మందులు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ హెచ్చరించారు. శనివారం మండలంలోని కొంగనపాడు, ఉలిందకొండ, చిన్నటేకూరు, పందిపాడు గ్రామాల్లోని పెస్టిసైడ్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ నకిలీ పురుగుల మందులు, విత్తనాలు అమ్మితే.. తమకు సమాచారం అందించాలన్నారు. డీలర్ల దుకాణాల్లో స్టాక్‌బోర్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని చెప్పారు. అధీకృత డీలర్ల నుంచే మందులు తెచ్చుకుంటున్నారా.? లేదా.? అనే అంశాలను పరిశీలించారు.

దోమల నివారణకు చర్యలు


బీటీఐ పౌడర్ స్ప్రే చేస్తున్న ఆరోగ్య సహాయకులు

కర్నూలు (టౌన్): దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీరశేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక అశోక్ నగర్ ప్రాంతంలో యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. అందులో భాగంగా 2 బృందాలతో 30 మంది కార్మికులు బి.టి.ఐ. పౌడర్‌ను కేసీ కెనాల్ వెంట చల్లారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ నిలువ ఉన్న కుంటలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, బీటీఐ పౌడర్‌ను చల్లుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్టు ఖాజా మొహిద్దీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సి.వి. రమణ, ముర్తుజావలి, ఆరోగ్య సహాయకులు అంజనేయులు పాల్గొన్నారు.

18న ధ్వజ శిఖర ప్రతిష్ఠ

కర్నూలు(న్యూసిటీ): జిల్లా పరిషత్ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 18న ధ్వజ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల 17వ తేదీన గణపతి పూజ, కలశస్థాపన , అంకురార్పణం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.

సద్గురుడికి సర్వ సమర్పణోత్సవం

- అట్టహాసంగా ముగిసిన రాఘవేంద్రుడి సప్తరాత్రోత్సవాలు
- అనుమంత్రాలయంలో రథోత్సవం

మంత్రాలయం:

జగద్గురు శ్రీ రాఘవేంద్రుడి సర్వసమర్పణోత్సవం సుందరంగా జరిగింది. శనివారం రాఘవేంద్రుడి 346వ ఆరాధన వేడుకలు అట్టహాసంగా ముగిశాయి. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల నేతృత్వంలో ఏడు రోజుల పాటు రాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్వసమర్పణోత్సవంలో భాగంగా రాత్రి 10 గంటలకు ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయలను స్వర్ణ పల్లకి, చెక్క, అంబారి, వెండి, బంగారు నవరత్న రథాలపై కొలువుంచి శ్రీమఠం మాడవీధుల్లో ఊరేగించారు. ముందుగా పీఠాధిపతి ఉత్సవ మూర్తికి పుష్పార్చన, మంగళ హారతులు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, భక్తుల హర్షధ్వానాలు మధ్య రథయాత్రలు రమణీయంగా సాగాయి.




ఉత్సవాలను తిలకిస్తున్న భక్తులు (ఇన్‌సెట్లో) ఊంజల సేవలో పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు


శ్రీమఠంలో కర్ణాటక హైకోర్టు జడ్జీలు: శ్రీరాఘవేంద్ర స్వామి దర్శనార్థమై కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్ సుధీంద్ర, జడ్జి కేవీ ఫట్ శనివారం రాత్రి మంత్రాలయం చేరుకున్నారు. శ్రీమఠం ఏపీఆర్ఓ బిందు స్వామి, ధార్మిక సహాయక అధికారి వ్యాసరాజాచార్ మంగళవాయిద్యాలతో వారికి ఆహ్వానం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మకు అర్చన సహిత హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు రాఘవేంద్రుల జ్ఞాపిక, శేషవస్త్రం, ఫల, పూల మంత్రాక్షింతలతో వారిని ఆశీర్వదించారు.



అను మంత్రాలయంలో రథోత్సవం

మంత్రాలయం మండలం తుంగభద్ర (అనుమంత్రాలయం) గ్రామంలో చివరి రోజు రథోత్సవం నిర్వహించారు. పీఠాధిపతి మృతిక బృందావనం చేరుకుని నిర్మల్య విసర్జన, పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను చెక్క రథం పై కొలువుంచి మఠంలో రథ యాత్ర జరిపించారు. యాత్రను తిలకించేందుకు తుంగభద్ర గ్రామ ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. వేడుకలో మఠం మేనేజర్ శ్రీనివాస రావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, ధార్మిక సహాయక అధికారి వ్యాసరాజాచార్, ద్వారపాలక అనంత స్వామి పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



దాసవాణిలో కళాకారులు

ఆరాధనోత్సవాల్లో భాగంగా యోగీంద్ర మంటపంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. శ్రీమతి రమామణి గురుప్రసాద్ (మైసూర్) సంగీత కచేరి , శివ లీలా కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్(బెంగళూరు), శ్రీరామచరణం నృత్యరూపక, ప్రదర్శన, శ్రీలలిత భవాణి కూచిపూడి నిలయ బృందం(హైదరాబాద్), కూచి పూడి నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శని, ఆది, సోమ, మంగళ వారాలు సెలవు దినం కావడంతో భక్తులు శ్రీమఠానికి పోటెత్తారు. భక్తుల రాకతో శ్రీమఠం మాడ వీధులు, అన్నపూర్ణ భోజన శాల , పరిమళ ప్రసాద కౌంటర్లు కిక్కిరిశాయి.

మహానందికి పోటెత్తిన భక్తులు

- జనంతో నిండిపోయిన దర్శన క్యూలు
- పదిహేనుకుపైగా పెళ్లిళ్లు




మహానందీశ్వరుడి దర్శనార్థం వేచి ఉన్న భక్తజనం (ఇన్‌సెట్లో) క్షేత్రంలో పెళ్లి సందడి

మహానంది: శ్రావణమాసంతోపాటు వివాహ వేడుకలు, వరుస సెలవుల కారణంగా మహానంది క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులు వేకువజాము నుంచే కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయప్రాంగణంలోని ఉత్తర ద్వార గాలి గోపురం మండపాల వద్ద వివాహ వేడుకలతో భక్తుల సందడి నెలకొంది. పదిహేనుకుపైగా వివాహాలు ఉండడంతో వధూవరులు, వారి కుటుంబీకులు, బంధుజనంతో క్షేత్రంతోపాటు పరిసరాలు నిండిపోయాయి. వేకువ జామున ప్రారంభమైన స్వామిఅమ్మవారి దర్శన క్యూలు నిర్విరామంగా సాగాయి. ఉదయం, సాయంత్రం జరిగిన అష్టవిధ మహామంగళ హారతుల సమయాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా ఎస్‌టీయూఫ్‌ఐ వ్యవస్థాపక దినోత్సవం

కర్నూలు సిటీ: అఖిల భారత పాఠశాల ఉపాధ్యాయ సంఘం(ఎస్‌టీఎఫ్‌ఐ) వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్‌కుమార్ ఎస్‌టీఎఫ్‌ఐ జెండాని ఆవిష్కరించి ప్రసంగించారు. విద్యారంగంలో వినాశక నిర్ణయాలతో విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రామశేషయ్య, రఫీక్, వీరారెడ్డి, సుధీర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

- వివిధ విద్యాసంస్థల నిర్వాహకుల డిమాండ్
- సాధన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు

కర్నూలు సిటీ: కర్నూలులో నీట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విద్యా సంస్థల నిర్వాహకులు డిమాండ చేశారు. శనివారం స్థానిక తెలుగు తోట కార్యాలయంలో విద్యా సంస్థల అధినేతలు, విద్యా సంస్థల నిర్వాహకులు, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డాక్టర్ శంకర్ శర్మ, డా.కె.వి. సుబ్బారెడ్డి, డా.కె చెన్నయ్య, నారాయణ విద్యా సంస్థల సీఈఓ లింగేశ్వరరెడ్డి, శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం మురళీకృష్ణ, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, లలిత కళాసమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, సీవీ రామన్ విద్యా సంస్థల అధినేత చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు. నీట్ పరీక్ష కేంద్రం లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకోరావాలన్నారు.



మాట్లాడుతున్న నారాయణ విద్యా సంస్థల సీఈఓ లింగేశ్వరరెడ్డి

నీట్, జేఈఈ కేంద్ర సాధన కమిటీ ఏర్పాటు

జిల్లాలో నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్ర ఏర్పాటు చేసేలా విడతల వారీగా ఉద్యమాలు చేసేందుకు ప్రత్యేకంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డా.మనోరాజు, జి.నరసింహులు, గౌరవ సలహాదారులుగా రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, డా. కె.వి సుబ్బారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కాలేజీ (టౌన్ మెడల్)ప్రిన్సిపాల్ డా.చెన్నయ్య, డా.శంకర్ శర్మ, లలిత కళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, ముఖ్య సలహాదారులుగా నారాయణ విద్యా సంస్థల సీఈఓ లింగేశ్వరరెడ్డి, సీవీ రామన్ విద్యా సంస్థల అధినేత చంద్రశేఖర్, మెడికల్ అకాడమి అధినేత విజయశేఖర్, శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం మురళీకృష్ణ, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్, డాక్టర్ విజయశంకర్‌ను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 14 మందిని ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులుగా ఎనుకున్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల కోసమే ఆ చట్టం

- స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి
- ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు డిమాండ్

కర్నూలు సిటీ: కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు లబ్ధి కలిగించేందుకే స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టం–2017ను ప్రభుత్వం తీసుకొస్తుందని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయ లంతా బదిలీల హడావుడిలో ఉన్న సమయంలో ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టాన్ని రూపొందించిందన్నారు. ఈ చట్టం అమలైతే విద్య వ్యాపార వస్తువుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూళ్ల యాజమాన్యాల దోపిడీపై ప్రశ్నించే హక్కును కోల్పోతారన్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సదస్సులో మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రామ్మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలు, టీచర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల17న అమరావతిలోని మున్సిపల్ డైరెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్వరరెడ్డి, సురేష్‌రాజు, కె.జనార్దన్ రెడ్డి, వి.స్వామినాథన్, రాష్ట్ర నాయకులు గఫార్, వెంకటస్వామి, ఆరిఫ్, డి.సురేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జి.హృదయరాజు

ఉద్యోగుల వేతన సవరణ చట్టం రూపొందించాలి

కర్నూలు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వేతన సవరణ చట్టాన్ని రూపొందించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సలాంఖాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఏడాది జూన్ నెలతోనే 10 వేతన సవరణ కమిషన్ గడువు ముగుస్తుందన్నారు. 11వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి, ప్రతిపాదనలపై వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపేందుకు ఏడాది సమయం పడుతుందన్నారు. 2013 నుంచి 2015 వరకు పీఆర్సీ బకాయిలు ఇంత వరకు రాలేదన్నారు. తక్షణమే ఆ బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఆసంఘం నాయకులు జనార్దన్, సుధాకర్‌గౌడు, ఎర్రన్న, వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్.. తీస్తున్నారు!

- డిస్పెన్సరీల్లో వైద్యుల పోస్టులు ఖాళీ
- వేధిస్తున్న మందుల కొరత
- తన వాటా నిధులు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
- కింది స్థాయి సిబ్బందికి జీతాలు ఇవ్వని వైనం



కర్నూలులోని ఆయుష్ విభాగం

కర్నూలు(హాస్పిటల్): ఆయుర్వేద, యోగా, యునాని, సిద్ధ, హోమియో(ఆయుష్) వైద్య విధానాలు ఒకేచోట ఉండేలా కేంద్ర ప్రభుత్వం ఆయుష్ ఆస్పత్రులను ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఆయుర్వేద, హోమియో, యునాని వైద్యుల్లో వైద్యులు, మందుల కొరత లేకపోయినా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఆసుపత్రుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. వాటికి రాష్ట్ర ప్రభుత్వం మందులు, నిధులు, జీతాలు ఇవ్వడం మానేయడంతో అవి మూతపడే పరిస్థితి నెలకొంది.

ఆయుష్‌పై చిన్నచూపు...

జిల్లా వ్యాప్తంగా 99 ఆయుష్ ఆసుపత్రులు ఉన్నాయి. అందులో రెగ్యులర్ పోస్టుల్లో భాగంగా ఆయుర్వేద డిస్పెన్సరీలు 22, హోమియో డిస్పెన్సరీలు 10, యునాని డిస్పెన్సరీలు 10 ఉండగా, నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు పద్ధతిలో జీతాలు ఇచ్చే ఆయుర్వేద డిస్పెన్సరీలు 22, హోమియో 12, యునాని 10, నేచురోపతి 3 ఉన్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ వైద్యవిదానాలపై చిన్న చూపు చూస్తోంది. కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేయకపోవడంతో ఆయుష్ ఆసుపత్రులు మూతపడే దశకు చేరుకున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

డిస్పెన్సరీల్లో మందులూ కరువే..

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా నిర్వహించే 45 డిస్పెన్సరీలకు రాష్ట్ర ప్రభుత్వం మందుల సరఫరానూ ఆపేసింది. వైద్యులు లేని డిస్పెన్సరీలకే కాదు వైద్యులున్న డిస్పెన్సరీలకూ మందులు ఇవ్వడం మానేసింది. ఇదేమంటే నిధులు లేవని చెబుతుండటంతో డిస్పెన్సరీలకు వచ్చిన రోగులు అక్కడే ఉన్న పీహెచ్‌సీలో అల్లోపతి మందులను తీసుకెళ్తున్నారు.

50 మందికి జీతాలు లేవు..

ఇందులో వైద్యులు లేని ఎన్‌హెచ్‌ఎం డిస్పెన్సరీల్లో కాంపౌండర్, ఎఫ్ఎన్‌వోలకు 14 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. అయితే వీరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేయించుకుంటున్నారు. ఎప్పటికైనా జీతాలు రాకపోతాయా, తమను రెగ్యులర్ చేయకపోతారా అన్న ఆశతో ఆ చిరుద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

జిల్లాలో వైద్యుల పోస్టుల ఖాళీలు ఇవే...

జిల్లాలో ఆయుర్వేద విభాగంలోని రెగ్యులర్ పోస్టుల్లో పెద్దహరివాణం, హాలహర్వి, కర్నూలు డిస్పెన్సరీల్లో మెడికల్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆయుష్ డిస్పెన్సరీల్లో ఆళ్లగడ్డ, మద్దూరు, పలుకూరు, కలుదేవకుంట్ల, కోడుమూరు, పెద్దకడుబూరు, అర్దగేరి, గడివేముల, కొలిమిగుండ్ల, యాళ్లూరు, గోస్పాడు, దైవందిన్నె, పగిడిరాయి, డబ్ల్యూ.కొత్తపల్లి, కొత్తబురుజు, పత్తికొండలలో మెడికల్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. హోమియోపతిలో 5, యునానిలో ఒకటి పోస్టు భర్తీకి నోచుకోవడం లేదు. ప్రధానంగా అత్యధిక ఓపీ ఉండే కర్నూలులోని ఆయుర్వేద, హోమియో డిస్పెన్సరీల్లో వైద్యుల పోస్టులు ఖాళీగా మారడంతో రోగులు వెనుదిరుగుతున్నారు. ఇతర డిస్పెన్సరీల నుంచి వైద్యులు ఇక్కడ మూడురోజుల పాటు డిప్యుటేషన్‌పై పనిచేయాల్సి వస్తోంది.

వ్యక్తి ఆత్మహత్య

మంత్రాలయం రూరల్ : పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సుంకేశ్వరి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కురువ పూజారి భీరప్ప(46) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు డబ్బు లేకపోవడంతో మనస్థాపానికి గురై శనివారం ఉదయం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక రాత్రి మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు మాధవరం ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.

హత్యకేసులో నిందితుడి అరెస్టు

కోవెలకుంట్ల : పట్టణంలో జరిగిన ఓ హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. కోవెలకుంట్ల మండలం సౌదరదిన్నె గ్రామానికి చెందిన రంగాపురం హుశ్శేన్‌సాహెబ్ కలుగొట్ల గ్రామానికి చెందిన మంగళి తిమ్మయ్య కుమారుడు మంగళి మద్దయ్య స్నేహితులు. కోవెలకుంట్ల బస్టాండ్ ఆవరణలో నూతనంగా కడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ వద్దకు గతేడాది ఫిబ్రవరి 13న అర్ధరాత్రి మద్యం తాగేందుకు వెళ్లారు. మద్యం తాగే విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈక్రమంలో మద్దయ్య హుశ్శేన్‌సాహెబ్‌ను అతి కిరాతకంగా మంగలికత్తితో గొంతుకోసి హత్య చేసి అతడి వద్దనున్న సెల్‌ఫోన్ తీసుకుని పరారయ్యాడు. పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి సెల్‌ఫోన్ నిందితుడి వద్ద ఉండడంతో అతడే హత్య చేసి ఉంటాడని భావించారు. నిందితుడు కోవెలకుంట్లలో సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో శనివారం అరెస్టు చేశారు. మద్దయ్య గుంటూరు జిల్లా గురజాల మండలంలో తన అక్క లక్ష్మిదేవితో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్న గోపి అనే వ్యక్తిని హత్య చేయగా గురజాల పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐ మంజునాథ్, సిబ్బంది పాల్గొన్నారు.


నిందితుడిని అరెస్టు చూపుతున్న సీఐ శ్రీనివాసరెడ్డి

నేత్రదానం

కర్నూలు(హాస్పిటల్): ఒకరి నేత్రదానంతో మరో ఇద్దరికి కంటి చూపు ప్రసాదించవచ్చని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ చెప్పారు. ఇటీవల అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన ఎం. చంద్రశేఖర్(45) రైలులో కర్నూలుకు వస్తుండగా డోన్ సమీపంలో ప్రమాదవశాత్తూ కింద పడి గాయాలయ్యాడు. అతడిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ కోలుకోలేక ఆయన శనివారం మృతి చెందాడు. అతని నేత్రాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ ద్వారా మృతుడి భార్య శిరీష, తమ్ముడు చెన్నకేశవులు కలిసి నేత్రనిధి సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీఎస్ఆర్ఎంవో డాక్టర్ శ్రీరాములు, టెక్నీషియన్ శివశంకర్, మధుకృష్ణారెడ్డి, రాఘవ పాల్గొన్నారు.


మృతుడి భార్యకు నేత్రదాన పత్రాలు అందజేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్

శ్రీశైలంలో గుజరాత్ హైకోర్ట్ జడ్జి పీపీ భట్

శ్రీశైలం: శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థమై గుజరాత్ హైకోర్ట్ జడ్జి పీపీభట్ శనివారం శ్రీశైలం చేరుకున్నారు. ఆయనకు ప్రధానాలయం గోపురం వద్ద దేవస్థానం ఈఓ భరత్‌గుప్త ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. స్వామి అమ్మావార్ల దర్శనానంతరం, స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. అనంతరం జడ్జికి అమ్మవారి ఆశీర్వాద మండపంలో అర్చకులు, వేదపండితుల ఆశీర్వచనాలు, అధికారులు స్వామి అమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డూప్రసాదాలను అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాసులు, దేవస్థానం వసతి విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. ఒకరి మృతి

మరో ఇద్దరికి గాయాలు


మృతి చెందిన రామచంద్రారెడ్డి

ఆళ్లగడ్డ : పట్టణ శివారులోని మహాలక్ష్మీ ఫంక్షన్‌హాల్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామచంద్రారెడ్డి అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన నంద్యాల రామచంద్రారెడ్డి(37) ఓ వివాహానికి హాజరై ద్విచక్రవాహనంపై మరో ఇద్దరితో కలిసి తిరిగి వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒక్కసారిగా కిందపడ్డారు. రామచంద్రారెడ్డి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పుచ్చకాయలపల్లె చెందిన నర్సిరెడ్డి, వెంకటరామరెడ్డికి గాయాలయ్యాయి. రామచంద్రారెడ్డి మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ముమ్మరంగా తనిఖీలు

1405 గ్రాముల బంగారం, రూ.24.75 లక్షల నగదు స్వాధీనం

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకోవడంతో అధికార యంత్రాంగం తనిఖీలు ముమ్మరం చేసింది. ఎటువంటి ఆధారాలు, బిల్లులు లేకుండా తరలిస్తున్న రూ.42.15 లక్షలవైన 1405 గ్రాముల బంగారం సీజ్ చేశాయి. అలాగే జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులు, నంద్యాల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో ఇప్పటి వరకు రూ. 24,75,550 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 1211 లైసెన్స్‌డ్ తుపాకులు పోలీసుస్టేషన్లలో డిపాజిట్ అయ్యాయి. 4 బైకులు, ఒక బొలెరో వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 251 సీఆర్‌పీ కేసులు నమోదు చేయగా... 1414 మందిని బైండోవర్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యనారాయణ రాష్ట్ర ఎన్నికల ప్రధిన అధికారికి నివేదిక పంపారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం నేతలు ఉప ఎన్నికల కోసం తరలిస్తుండగా పట్టుకున్న నగదే ఎక్కువగా ఉండటం గమనార్హం.

మానసిక ఒత్తిళ్లతో అగ్రిగోల్డ్ ఏజెంట్ మృతి


నాగిరెడ్డి (ఫైల్)

రామాపురం(అవుకు): రామాపురంలో పోతుల నాగిరెడ్డి (65) అనే అగ్రిగోల్డ్ ఏజెంట్(కోడ్ 1112648446) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నాగిరెడ్డి ప్రజల నుంచి దాదాపు రూ.6 లక్షల వరకూ నగదును అగ్రిగోల్డ్ కంపెనీకి కట్టించాడు. ఆ కంపెనీపై కోర్టులో కేసు నడుస్తుండటంతో డబ్బు కట్టిన వారి నుంచి ఏజెంట్‌పై ఒత్తిడి పెంచారు. ఈ క్రమంలో కొంతమందికి చేతినుంచి రూ.2 లక్షలు నగదు చెల్లించాడు. మిగితావారి నుంచి ఒత్తిళ్ల తీవ్రంకావడంతో మానసిక క్షోభకు గురయ్యాడు. ఈక్రమంలో తెల్లవారుజామున గుండెపోటు రావడంతో ఇంట్లోనే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం


నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

ఆలూరు: బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న 28 మద్యం బాటిళ్లను శనివారం ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి వారి నుంచి బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐమాధవస్వామి వివరాల మేరకు.. తుంభళబీడుకు చెందిన బోయ గోవిందు, కొలిమి ఈరన్న శనివారం బైక్‌పై మద్యం బాటిళ్లు తీసుకెళ్తుండగా తనిఖీలు చేసి స్వాధీనం చేసున్నారు. వారిని స్థానిక సివిల్ జూనియర్ జడ్జి కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ చెప్పారు.

మహిళపై అత్యాచార యత్నం

హొళగుంద: స్థానిక కోటవీధికి చెందిన వివాహితపై అదే గ్రామానికి చెందిన జెండే శేకన్న అత్యాచార యత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ మారుతి తెలిపారు. బహిర్భూమికి వెళ్లిన సమయంలో శేకన్న ఈ ఘాతుకానికి పాల్పడినట్లు చెప్పారు. బాదితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.



యాళ్లూరులో..పూలు చల్లుతూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం



గోస్పాడులో..దివ్యాంగుడిని పలకరిస్తూ..



కృష్ణాపురం రోడ్‌షోలో.. ఫ్యాన్ గుర్తును చూపిస్తూ..

అన్నదాతకు ఆత్మీయ



మహిళా కూలీలకు ఆత్మీయ పలకరింపు



మున్సిపల్ కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ..



జనసంద్రం: యాళ్లూరు రోడ్‌షోకు హాజరైన జన సందోహంలో ఓ భాగం



గోస్పాడు బహిరంగ సభకు హాజరైన మహిళలు



అన్నను చూసిన ఆనందంలో..



గోస్పాడులో బురద గుంతను దాటుకుంటూ..



అన్నతో సెల్ఫీ



కూలీల సమస్యలు తెలుసుకుంటూ..



ఒంటివెలగల.. రోడ్‌షోలో అభివాదం

అవ్వా ఆరోగ్యం ..
ఎంత రేటు ఉంది
అంటూ అందరినీ
అధ్యక్షుడు వైఎస్
గోస్పాడు మండ
ఒంటివెలగల, గో
ఎం.కృష్ణాపురం
పట్టారు. రహదా
స్వాగతం పలికా
సైతం అభిమాన
రోడ్లపైకి వచ్చారు
యువకులు పోటీ
కాడి పట్టి అన్నద
సీఎం చంద్రబాబ
ఉపఎన్నికలో వై
గెలిపించాలని పి



నీవే రక్ష..అన్నకు రాఖీ కడుతున్న చెల్లెమ్మలు




శ్రీనివాసపురం గ్రామంలో ఘనస్వాగతం



గోస్పాడులో.. బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థినుల వినతి

భరోసా





ఆనంద కెరటం.. అభిమాన నేతను చూసిన సంతోషంలో ప్రజలు



నూతనోత్తేజం.. అభివాదం చేస్తున్న వైఎస్ జగన్, కరచాలనం కోసం ఎగబడుతున్న యువత



బాబువన్నీ మోసాలే.. టీడీపీ హామీలు అమలు కాలేదని చేతులూపుతున్న కృష్ణాపురం వాసులు

ంలా ఉంది..అన్నా ఏ పంట వేశారు..
..చెల్లమ్మా క్షేమమేనా..అమ్మా బాగున్నారా..
 ఆప్యాయంగా పలకరిస్తూ..వైస్సార్‌సీపీ
జగన్‌మోహన్ రెడ్డి నాల్గో రోజు శనివారం
లంలో రోడ్‌షో కొనసాగించారు.
స్పాడు, శ్రీనివాసపురం, యాళ్లూరు,
గ్రామాల్లో జననేతకు ప్రజలు బ్రహ్మరథం
రుల వెంట పూల వర్షం కురిపిస్తూ ఘన
ు. పొలాల్లో పనిచేస్తున్న మహిళా కూలీలు
నేతను చూసేందుకు పరుగు పరుగున
. ప్రతిపక్ష నేతతో కరచాలనం చేసేందుకు
ే పడ్డారు. శ్రీనివాసపురం గ్రామంలో
ాతకు జననేత ఆత్మీయ భరోసా ఇచ్చారు.
ు మోసపూరిత హామీలను నమ్మవద్దని..
ంస్సార్‌సీపీని భారీ మెజార్టీతో
లుపునిచ్చారు. - గోస్పాడు



పార్టీ జెండాతో రోడ్‌షోకు వస్తున్న వృద్ధురాలు



చేయూత..కృష్ణాపురం రోడ్‌షోలో నిలబడలేక వణుకుతున్న అవ్వకు అసరా నిస్తున్న జననేత



తాతా..బాగున్నావా: యాళ్లూరు రోడ్‌షోలో వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తూ..

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ ఒకే సం॥లో 10th/ ఇంటర్/ డిగ్రీ/ P.G/ డిప్లమో/B.Tech/ MBA/ MCA/ (డిస్కంటిన్యూవారే)పరీక్షలు Oct/ Nov. కడప.సంప్ర: 8985569679, 9490127924 [C-884644]

■ **Medical Registration MBBS,** BDS, BA, MS, BUMS, ANM, GNM, D.Ed, B.Ed, D-Pharma more details. SMS/Whatsapp : 9893869473 [H-691403]

■ **Inter - Fail - No Problem.** Join Degree (4Y). Competitive Coaching (1Y), Degree (3Y). 9985874048, 7989564615. [C-617061]

ఇంటర్ పాస్/ ఫెయిలైనా డిగ్రీ

■ నాగార్జున, గీతం, రాయలసీమ యూనివర్శిటీల దూర విద్య ద్వారా B.Sc, B.A (All), B.Com, CA, BBM, BCA, B.Com-Gen రెగ్యులర్ & డిస్టెన్స్. హాస్టల్ కలదు. శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కర్నూలు. 93937 28410. [L-598136]

COMPUTER EDUCATION

■ **NIZAMMS (ISO Certified) : M.S. Office,** DTP, Tally, **Photoshop,** C,C++, Java, Oracle, Hardware etc. Join NIZAMMS for the Best Computer Education. Near Raj Theatre, KNL. 98661 19944, 248444. [L-598202]

■ **IT WISDOM Launches Advanced Courses** Like JAVA, .NET, PHP, Bootstrap, Pythow at your Door step. (Also available weekend Batchess or Clasess) Spl. Offiers for Eng. Stu. KNL - 97041 12524. [L-597209]

■ గత 29 సం॥లుగా అత్యుత్తమ శిక్షణ అందిస్తున్న **NICE COMPUTERS** M.S.Office, DTP, Tally, H.W, AUTO CAD, C, C++, JAVA, Spoken English, Beside Sri Rama Talkies, KNL - 93968 61308 [L-598064]

DISTANCE EDUCATION

■ **AP Open / NIOS** ద్వారా ఒకే సంవత్సరంలో 10th / Inter All Groups Pass గ్యారెంటీ. One Sitting Degree, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, B.Tech. శ్రీ సాయి అకాడమి. Cell: 99850 44790, 84999 43847. [L-598207]

EXCELLENT COACHING

■ **ECET - Long Term కి కోచింగ్. Previous Ranks:** 30, 261, 335. B.Tech/ Degree / Diploma / Inter వారికి Supply & Regular కి కోచింగ్. Maths Pass Guarantee, Hostel Facility, Krishna Nagar, KNL - 94905 42826. [L-598050]

SPOKEN ENGLISH

■ **NIZAMMS. ISO Certified** English Training Institute. స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ & గ్రామర్ for all Competitive Exams. Near Raj Theatre, KNL. 98661 19944. [L-598201]

SPOT ADMINISSION 2017

■ **SPOT ADMINISSION 2017** B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]

■ వెటర్నరి, అగ్రికల్చర్ డిప్లొమా కోర్సుల అడ్మిషన్స్ లాస్ట్ డేట్: 16.08.2017, NGR Jr. కాలేజ్, మదనపల్లి, ✆ 9502491901, 9441574659. [T-434]

Real Estate

DRC REAL ESTATE
SRI HARI TOWNSHIP
Plots & 2 BHK Houses
అమరావతి రోడ్, పుల్లయ్య కాలేజ్ దగ్గర



ఫ్లాట్స్ & హౌసెస్‌పై బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు.
ధర రూ. 29 లక్షలు & రూ. 40 లక్షలు
ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్స్
✦ 40' & 33' బి.టి.రోడ్లు ✦ వాటర్‌ట్యాంక్
✦ ట్రాన్స్‌ఫార్మర్ & ఎలక్ట్రిసిటి సౌకర్యం
✦ చుట్టూ కాంపౌండ్ వాల్ ✦ ప్లాంటేషన్
✦ డ్రైనేజీ సౌకర్యం ✦ మినరల్ వాటర్ సౌకర్యం
Beside Axis Bank, Near C.Camp, Nandyal Road, Kurnool
9533140140
8885666040
9394420666

■ కర్నూలుకు అతి సమీపంలో ఓపన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3.కి.మీల దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. (33x40) బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: క్రిష్ణమూర్తి – 95330 49765. [L-598141]

■ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు సిటీలో సరసమైన ధరలలో ప్లాట్లు, ఇండ్లు, భూములు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్ర: J.Y. శాస్త్రి – 96762 11033. [L-597043]

■ కోడుమూరు – గార్గేయపురం రోడ్‌లలో తక్కువ ధరకే అప్రూవల్ కలిగిన ఓపన్ ప్లాట్లు & ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సంప్రః 93938 51299 [L-598115]

PLOT FOR SALE

■ కర్నూలు – అగ్రసేని వారి తిరుమలగిరి–I, పసుపల రోడ్ నందు తూర్పు ఫేసు 2 ప్లాట్లు, పడమర ఫేస్–1 ప్లాటు కార్నర్ బిట్ (30..40) ప్లాట్లు అమ్మబడును. 98858 94190. 99492 10199. [L-598210]

■ కర్నూలు నగరంలోని విష్ణు టౌన్‌షిప్ నందు పడమర ఫేసు గల 5 1/2 సెంట్ల ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: రామచంద్రారెడ్డి – 90590 16030, 83285 44824. [L-598070]

■ కర్నూలు, అశోక్‌నగర్, శ్రీకృష్ణ కాలనీ నందు 12.31 సెంట్లు, తూర్పు, దక్షిణం కార్నర్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 95736 00152. [L-598031]

■ ప్లాట్లు.. ప్లాట్లు.. ఓర్వకల్లులో సోలార్ రోడ్డు హైవేకు 1.5 కి.మీ. దూరంలో నూతన వెంచర్‌లో ప్లాట్లు కలవు. సైజు: 28x40 (2–56) సెంట్లు కేవలం 1,70,000/– మాత్రమే. సెల్: 81064 22930. [L-598060]

■ శ్రీ శ్రీప్రియ ఎస్టేట్, ఉల్చాల రోడ్డు, స్కందా హౌసెస్ ఎదురుగా మెయిన్‌రోడ్డుకు 20x63 సైజు గల 3 సెంట్ల ఉత్తరం ఫేసు ప్లాటు అమ్మబడును. 96184 45969, 90529 11696. [L-597173]

■ కర్నూలు నడిబొడ్డులో చెన్నమ్మ సర్కిల్ హైవేకు దగ్గరలో 40 అడుగుల రోడ్డుకు 50x80 సైజు, 9 1/4 సెంట్ల ఉత్తరం ఫేసు ప్లాటు అమ్మబడును. సెల్: 87902 62374. [L-598069]

■ **Kurnool** టౌన్, గుత్తి రోడ్డు Between Sakshi and బ్రహ్మానంద రెడ్డి Hospital రాగమయూరి Fortune Plot 73, 4 Cents, 10L. ఫోన్: 9441922102. [H-618586]

FLAT FOR SALE

■ శ్రీ సాయిబాబా అపార్ట్‌మెంట్స్‌లో కేవలం 7 లక్షలకే & 8.5 లక్షలకే సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్, కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ వెనుక, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93934 84865, 88851 35679, [L-597239]

■ **2&3 Bed Room Delux** Indipendent Flats @ A.Camp & Near Birla Guest House, Kurnool. Contact: 73865 13577, 97040 57639. [L-598117]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/– మాత్రమే. ✆0863–2261313, 94904 51313 [G-46]

■ కర్నూలు నుండి నందికొట్కూరు రోడ్‌లో సనత్‌నగర్‌లో అంజనాద్రి టవర్స్ రెసిడెన్సిలో ఫ్లాట్ నెం:201 2nd ఫ్లోర్ 2BHK కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్ర:9573377034, 9849981426 [C-617218]

HOUSE FOR SALE

■ కర్నూలు N.R. పేట, రోడ్ నెం.9, ఉత్తరం ఫేసు గల 16.5x90 సైజు గల ఇండిపెండెంట్ ఇల్లు అన్ని వసతులతో అమ్మకానికి కలదు. సంప్ర: 84640 01242. [L-598028]

■ అన్ని వసతులతో ఇండిపెండెంట్ హౌసెస్ ఉద్యోగ నగర్, గుత్తి పెట్రోల్ బంకు దగ్గర మరియు బాలాజీ కాలనీ, బళ్ళారి చౌరస్తా దగ్గర కలవు. కర్నూలు – 94402 20855, 90322 36086. [L-598076]

■ కర్నూలు కడక్‌పుర వీధిలో, ఇ.నెం.17/37, దిల్‌బహార్ లస్సీ లైన్‌లో 4 సెంట్లులో కల్గిన 6 పోర్షన్లు 2 అంతస్థులు గల ఇల్లు అమ్మకానికి కలదు. సెల్: 95332 51501, 99121 61022. [L-597234]

■ కర్నూలు – కోడుమూరు రోడ్, St. క్లారెట్ స్కూల్ వెనుక 3 సెంట్లలో 2 BHK హౌస్ కట్టించి ఇవ్వబడును. ఎర్రనేల, మంచి నీటి సౌకర్యం, గేటెడ్ కమ్యూనిటీ, బ్యాంక్ లోన్ కలవు. 94402 59049 [L-598146]

■ కర్నూలు పాతబస్టాండ్ మున్సిఫ్ కోర్టు ఎదురు లైన్‌లో గల ఇండిపెండెంట్ ఇల్లు అన్ని వసతులతో అమ్మకానికి కలదు. సంప్రః 98481 44920 [L-598145]

SHOP FOR SALE

■ కర్నూలు అలంకార్ ప్లాజా, పార్క్ రోడ్ నందు తూర్పు ఫేసు 3వ ఫ్లోర్‌లో ఆఫీసులకు అనుకూలమైన షాపులు నెం. 10, 11 & 12 (1008 sft) అమ్మకానికి కలవు. సంప్రః 94419 02567 [L-598061]

LAND FOR SALE

■ కర్నూలు నుండి రాజధాని రోడ్డులో 12 కి.మీ. దూరంలో గార్గేయపురం దగ్గర తూర్పు ఉత్తరం సిమెంటు రోడ్డు కల్గిన 1 ఎకరా 46 సెంట్లు, పొలం అమ్మకానికి కలదు. ధర: 60 లక్షలు, సెల్: 87902 62374. [L-598068]

FOR SALE

■ కర్నూలు – జొహరాపురంలోని రెయిన్‌బో హాస్పటల్ వెనక 21 సెంట్లలో 2000 sqft విస్తీర్ణంలోని నిర్మించిన వాటర్ ప్లాంట్ భవనంతో పాటు అమ్మకానికి కలదు. 92471 62195, 98859 06662. [L-598206]

అట్టపెట్టెల కంపెని అద్దె / లీజుకు

■ అట్టపెట్టెల కంపెని అద్దె / లీజుకు ఇవ్వబడును. ప్రకాశంజిల్లా, మద్దిపాడు (మం), గుండ్లాపల్లి గ్రామం (గ్రోత్‌సెంటర్ నందు) గల ఫ్యాక్టరీ అద్దెకివ్వబడును ✆ 91772 69027, 99494 48033 [O-595254]

TO-LET

■ సంతోష్‌నగర్ లోపల ఇంటర్నేషనల్ స్కూల్ బిల్డింగ్ పర్మిషన్‌తో, ఫర్నీచర్‌తో సహా బాడుగకు ఇవ్వబడును. అర్జెంట్‌గా సంప్ర: 77029 66308. [L-598029]

■ కర్నూలు ITC ఎదురుగా, ఆదిత్య నగర్‌లలో హైవేకు దగ్గరగా గల 3 బెడ్ రూ ఇండిపెండెంట్ బిల్డింగ్ 2000 sft ఆఫీసులకు, రెసిడెన్సీలకు బాడుగకు ఇవ్వబడును. 99853 38289. [L-598208]

■ కర్నూలు, సంతోష్‌నగర్ 2వ లైన్‌లో మెయిన్ రోడ్డు, చాలా పెద్ద బిల్డింగ్, 5 ఫ్లోర్స్ కాలేజీ, స్కూల్స్, బ్యాంకు, ఆఫీసులకు అనుకూల మైనవి. 10,000 sft. 94402 92960, 77029 66308. [L-598026]

■ కర్నూలు బాలాజీనగర్ ఆర్చ్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 1200 sft & 1st ఫ్లోర్ 2200 sft గల బిల్డింగ్ బ్యాంకు, ఆఫీసులకు / కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్రః 86867 77686 [L-598059]

Services

SCHOOL UNIFORMS

■ స్వాతి శిల్క్ హౌస్. మా వద్ద అన్ని రకాల స్కూల్ యూనిఫామ్స్, బాల, బాలికలకు సరసమైన ధరలలో లభించును. డోర్ డెలివరి మా ప్రత్యేకత. నెహ్రూ రోడ్డు, 81218 62725, 98498 46562 [L-597133]

WANTED DEALERS

■ LUMO GLOBAL BEVERAGES కంపెనీ యొక్క మినరల్ వాటర్ బాటిల్స్ కొరకు జిల్లాలోని అన్ని మండలాలకు డీలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.సంప్ర: 8121162646/86 [C-617211]

AGRI BUSINESS

■ మా వద్ద మేలుజాతికి చెందిన * శ్రీ గంధం, ఎర్ర చందనం * టేకు * మలబారు మొక్కలు లభించును. ✆ 96188 93279, 85001 10456 [B-522]

'సాక్షి' హెల్త్ కేర్



GENERAL & LAPAROSCOPIC SURGEON

■ డా॥ జవాద్ హుస్సేన్, MBBS, MS, (Gen.,) FAGE (Manipal), FICS, FMAS. స్పెషాలిటీస్ ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, డయాబెటిక్ ఫుట్ కేర్, పైల్స్ మొ॥ సంప్ర: S.J. హాస్పిటల్, సుంకేసుల రోడ్డు, కర్నూలు. సెల్: 98492 17882. [L-597207]

■ ★ **Dr. M.D. జిలానీ M.S. Prof.** థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం, అపెండెక్స్, మొలలు మొ॥. ★ డా॥ఫెహమీనా, (M.D.) గర్భిణి & స్త్రీ వ్యాధి నిపుణులు. K.G.N. హాస్పిటల్, K.V.R. గార్డెన్, కర్నూలు. 94417 64542. [L-597223]

ACUPUNCTURE

■ డా॥ సయ్యద్ సర్వరాజ్ M.D, (ACU) BPT, DAMS అన్ని కీళ్ళ నొప్పులు, ఆస్తమా, తలనొప్పి, గ్యాస్ ప్రాబ్లమ్ మొ॥ వ్యాధులకు చికిత్స. రైల్వే స్టేషన్ మసీదు ఎదురుగా, నర్సింహారెడ్డి నగర్ కర్నూలు. 99666 47847 [L-598022]

■ డా॥ ఎస్.నూర్ అహమ్మద్ (ACU) PRDAT, ప్రాక్టీషనర్స్, గ్యాస్ ట్రబుల్, కీళ్ళ నొప్పులు, సయాటిక, చర్మవ్యాధులు, పైల్స్, ఎత్తు పెరగడం మొ॥. Hijama & కప్పింగ్ థెరపి, కృష్ణానగర్, SBH ప్రక్కన, కర్నూలు. 94906 01837. [L-597028]

KIDNEY SPECIALIST

■ డా॥ పి.ఎల్.వెంకటపక్కిరెడ్డి MD, DM మూత్రపిండ వ్యాధి నిపుణులు, బిపి, షుగర్, సంబంధిత కిడ్నీ వ్యాధులు, కిడ్నీలో రాళ్ళు, కిడ్నీ మార్పిడి, ఆరోగ్యశ్రీ ద్వారా డయాలసిస్ నెఫ్రోప్లస్ చేయబడును. సంప్రః స్మరణ్ కిడ్నీకేర్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 81066 51292 [L-603380]

ORTHOPEDIC SURGEON

■ డా॥ రాజేష్‌కుమార్, MS, Ortho Fellowship in Joint Replacement Surgery (సన్‌షైన్ హాస్పిటల్ Hyd) విజయ డయాగ్నోస్టిక్స్ దగ్గర, గాయిత్రి ఎస్టేట్ కర్నూలు. 99492 47168. [L-597204]

PHYSICIAN

■ డా॥కె.చంద్రమౌళీరెడ్డి MD, Gen. MED, IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ మెడిసిన్ 10am-2pm & 5-9pm ప్రతి గురువారం ఫ్రీ షుగర్ చెకప్. సంప్ర: శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 08518–230794 [L603453]

SKIN

■ డా॥ ఎస్.కొండారెడ్డి, M.D., D.D., చర్మ వ్యాధుల నిపుణులు,ప్రొఫెసర్ (Retd.) క్లినిక్ : అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను N.R.Peta,కర్నూలు. చర్మవ్యాధులు, HIV / ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు చూడబడును. 08518–228666, 89787 66142. [L-597027]

■ డా॥ యం. సుబ్రమణ్య స్వామి, M.D. రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా బట్టతలపై ROBOTIC FUE టెక్నిక్ ద్వారా వెంట్రుకలు అమర్చబడును. క్లినిక్: బిర్లాగేట్ బస్‌స్టాప్ ఎదురుగా, గుత్తిరోడ్, కర్నూలు. 98662 37227 / 275507 [L-597225]

మానసిక వైద్య నిపుణులు

■ **Dr.Hari's, Nuero Mind Clinic** మానసిక ఒత్తిడి, డిప్రెషన్, యాంగ్జైటి, టెన్షన్, మానియా, మతిమరుపు, తెలియని భయాందోళనలు, నిద్రలేమి, సెక్స్ సమస్యలకు సంప్ర: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ దగ్గర, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 84999 83083 [L-597229]

AYURVEDIC

■ సాయిఈశ్వర్ మల్టీస్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్ పంచకర్మ సెంటర్ ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద చికిత్స డా॥ ఎ. రాజేంద్ర ప్రసాద్, దేవ నగర్ రైల్వే గేట్ దగ్గర, కర్నూలు 9885945044 [L-603382]

■ డా॥ జి.అమర్‌నాథ్ M.D, సయాటిక చర్మవ్యాధులు, పైల్స్, సోరియాసిస్ మొ॥లగు వ్యాధులకు సంప్ర: శ్రీ వెంకటసాయి ఆయుర్వేదిక్ & పంచకర్మ హాస్పిటల్, V.R. కాలనీ, కర్నూలు – 94408 50025. [L-597244]

■ యోగా ఋషి బాబా రాందేవ్ ఆశీర్వాదంతో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వేద చికిత్స డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం సంప్ర: పతాంజలి చికిత్సాలయం,పాత కంట్రోల్ రూం దగ్గర, కోట్ల సర్కిల్, కర్నూలు. 98856 22516, 226641 [L-603381]

GYNECOLOGY

■ డా॥కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. సా॥5–9 వరకు సంప్రః శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 08518–230794 [L-603452]

CHILDREN & SKIN SPECIALIST

■ డా॥ N. శ్రీనివాసులు రెడ్డి M.D, D.C.H., చిన్న పిల్లలు & చర్మ వ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp బాలాజి నర్సింగ్ హోమ్, N..R. పేట, కర్నూలు. ఫోన్: 08518 –225031, సెల్: 98491 46647. [L-598021]

ENDOCRINOLOGIST & DIABETOLOGIST

■ Dr. G.రాజగోపాల్ M.D,D.M, ఎండోక్రైనాలజీ, ఎండోక్రైనాలజిస్ట్ & షుగర్ వ్యాధి నిపుణులు. సంప్ర: శ్రీ రిధి ఎండోక్రైన్ & డయాబెటిస్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్, N.R. పేట, కర్నూలు. 94405 81259, 95533 99402. [L-597228]

■ డా॥పి.శ్రీనివాసులు, MD.DM (PGI ఛండీఘర్) రాయలసీమలో సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్&షుగర్ వ్యాధి నిపుణులు.వంశీ డయాబెటిక్, ఎండోక్రైన్&మెటర్నిటి సెంటర్, విశ్వభారతి హాస్పిటల్ ప్రక్కన. గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 229922, 234567, 93933 95515 [L-597227]

CANCER SPECIALIST

■ డా॥ బి.రవీంద్ర బాబు. M.S. Mch Surgical Oncology, క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు. (రాయలసీమలో ఏకైక క్యాన్సర్ సర్జన్. సంప్ర: రవీస్ క్యాన్సర్ కేర్, N.R. పేట, శ్రీలక్ష్మి మెడికల్స్ జనరల్స్ పైన, కర్నూలు. 88975 39376. [L-597224]

JOINT REPLACEMENT SURGEON

■ **EMPLOYEES HEALTH SCHEME** (ఉద్యోగశ్రీ) ద్వారా "ఉచితంగా" కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయబడును. డా॥K.N.రవిప్రసాద్, M.S. ORTHO, Fellowship in Joint Replacements (DEPUY), శ్రిత ఆర్థోపెడిక్ సెంటర్, డా॥ W.సీతారాం క్లినిక్ ఎదురుగా, ధర్మపేట రోడ్, కర్నూలు.98852 94636 [L-597226]

సంతానం లేని వారికి శుభవార్త!

■ **Dr. మిద్దె శ్రీనివాసులు** M.B.B.S., M.S., Gen. Sur. D.G.O. సంతానం లేని దంపతులు అతి తక్కువ ఖర్చుతో మాదగ్గర ట్రీట్‌మెంట్ తీసుకొని సంతాన సాఫల్యత పొందిన వారు 609 మంది. (1-5 సం॥ వారు 444, 6–10 సం॥ల వారు–116. 11–15 సం॥ల వారు–38, 16–25 సం॥ లవారు- 11) కాన్పులు, సిజేరియన్, హిస్ట రెక్టమి, ట్యూబెక్ట మి, వాసెక్టమి, ట్యూబో ప్లాస్టి, అపెండెక్టమి, వరిబీ జము, వెరికోసిల్, రొమ్ముగడ్డలు, హెర్నియా వ్యాధులకు ఆపరేషన్లు తక్కువ ఖర్చుతో చేయబడు ను. సంప్ర: లక్ష్మిశ్రీనివాస హాస్పిటల్, సర్వేపల్లి స్కూల్‌లైన్, క్రిష్ణానగర్, కర్నూలు. 98480 76085. [L-598063]

మిగతా 11 లో

10వ పేజీ తరువాయి

ASTROLOGY

■మీఇల్లు చూసి అంతాకొలిచి వాస్తుమార్పులు చెప్పబడును.కొత్త ఇంటిప్లానులు100% గ్యారంటితో ఇవ్వబడును. వాస్తు ప్రకారం నిర్మించుకున్నట్లే అయితే గొప్ప అదృష్టం పొందగలరు. వాస్తుశాస్త్ర నిపుణులు ఎం. మున్నెయ్య. Ph: 96409 64570 [G-609525]

TAILORING



■క్వీన్స్ డిజైనర్ బొటిక్, బ్రైడల్ బ్లౌజస్, శారీస్ మరియు బ్లౌజస్‌కి కలకత్తా వర్కర్స్‌చే అధునాతన డిజైన్స్‌తో మగ్గం వర్క్ చేసి సకాలంలో ఇవ్వబడును. మద్దూర్‌నగర్, కర్నూలు. 99636 29691. [L-597034]

PATTU SAREESS



■ కాంచీపురం C.M శిల్క్స్:- కంచిపట్టు వెడ్డింగ్ సేల్స్ కంచిపట్టు, ఇక్కత్ పట్టు, ఉప్పాడ పట్టు, సాఫ్ట్ పట్టు, లైట్ వెయిట్ పట్టు, ఫ్యాన్సీ పట్టు, డిజైనర్ పట్టు, కంచి సొసైటీ పట్టు చీరలు కలవు. మించిన్ బజార్, కర్నూలు. 99496 32101. [L-598023]

BUSINESS SERVICES



GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8454]

BUSINESS OFFER

■కార్తికేయ ఏజెన్సీస్ ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. రాజమహేంద్రవరం. Cell: 93942 36236. [R-721]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ మైనపువత్తులు తయారు చేసి రోజూ 2700/- సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం, కొంటాం. నో చార్జెస్. శ్రీనివాస కేండిల్స్ & డాల్స్. ఫోన్ : 73583 34171 / 99404 68903 [V- 596885]

■విఘ్నేశ్వర పేపర్ ప్లేట్ మిషన్స్ తక్కువ రేటులో అమ్మకానికి కలవు. 5సం॥ల బైబ్యాక్ అగ్రిమెంట్ & మిషన్ వారంటి కలదు. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ చార్జెస్ ఫ్రీ. Ph: 99858 52307 [G-597366]

■చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884226]

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-169]

■ Wanted Distributor cum Logistic Partner for Reputed online shopping company. ✆ 84998 08777 [B-599163]

కొవ్వొత్తుల తయారి

■మైనపువత్తులు తయారుచేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకులు మేమే ఇస్తాం, కొంటాం. No Charges. సంప్ర॥ శాంతి క్యాండిల్స్. సెల్: 7550180671, 7550180681 [K-614437]

MARRIAGE SERVICES



■మనోజ్ఞ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. అన్ని కులస్తుల వారికి పెళ్లి సంబంధాలు ఉచితంగా చూడబడును. ప్రత్యేకత రెడ్డి కులముల వారికి. సంప్ర: 99087 19164, 98662 45019. [L-597147]

చికెన్ సెంటర్



■మధు చికెన్ సెంటర్: బ్రాయిలర్, నాటుకోడి, కంజులు, స్కిన్‌లెస్ మరియు కాల్చిన కోడి హోల్‌సేల్ & రిటైల్ ధరలలో లభించును. సంప్ర: ఎస్‌ఏపి క్యాంప్ గేట్ ఎదురుగా, బళ్ళారి రోడ్డు, కర్నూలు. 94403 96739 [L-603384]

A/C, ఫ్రిజ్‌లు రిపేరి



■మయూరి హోం సర్వీసెస్ అన్నిరకాల కంపెనీల ఎ.సిలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు మీ ఇంటి వద్దకే వచ్చి రిపేరు చేయబడును. పాతవి కొనబడును. 9490326465, కర్నూలు. [L-597168]

SEPTIC TANK



■సెప్టిక్‌ట్యాంక్ నిండినదా! కేవలం 10 ని॥లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, బంగారు పేట, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-598203]



■అపోలో మెడికల్ సెంటర్, N.R. పేట, కర్నూలు నందు పని చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. సంప్రదించండి. 98495 24727. [L-598077]

■ప్రముఖ ఇంటీరియర్ షాప్ నందు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వయస్సు: 25-35, అర్హత: డిగ్రీ/ MBA, ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. కర్నూలు - 94416 56168. [L-598073]

■మెడికల్ షాప్ నందు పని చేయుటకు అనుభవం గల అభ్యర్థులు కావలెను. సాయి మెడికల్ షాప్ C/o విజయ హాస్పిటల్, నంద్యాల రోడ్డు, కర్నూలు. 97040 40570. [L-598066]

■క్యాంటీన్ నందు పని చేయుటకు సప్లయర్స్, బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం + భోజనం + వసతి ఇవ్వబడును. సంప్ర: కర్నూలు. సెల్: 99122 23884. [L-598074]

■డోన్ KVS హాస్పిటల్ నందు పని చేయుటకు డ్యూటీ డాక్టర్స్ - 1, MBBS / BHMS, ల్యాబ్ టెక్నీషియన్ - 2, ANM / GNM Sisters - 3 కావలెను. డాక్టర్ సెల్: 95331 19937, 99663 76749. [L-598204]

■ఆరాదన ఫుడ్ ప్రొడక్ట్స్ వారి టీ పొడి సేల్స్ చేయుటకు మండలాల వారీగా స్త్రీ/పు లు కావలెను. అర్హత: 10 / డిగ్రీ, మంచి జీతం, ఇంటర్వ్యూ: 19.08.17, కర్నూలు. 73864 63521, 70753 55338. [L-598067]

■5వ తరగతి అమ్మాయికి హోమ్ ట్యూషన్ (6-8PM, Sal: 2,000/-) చెప్పుటకు కర్నూలు, నంద్యాల చెక్‌పోస్టు పరిధిలో నివసిస్తూ B.Ed చదివిన అనుభవం వున్న మహిళా టీచర్ సంప్ర: 80992 88120. [L-598205]

■కర్నూలులోని ప్రముఖ రెస్టారెంట్ నందు పని చేయుటకు టీ, టిఫిన్, వెజ్, నాన్‌వెజ్ మాస్టర్లు, అసిస్టెంటు మాస్టర్లు, సప్లయర్స్, క్లీనర్స్ కావలెను. సంప్ర: 94407 10000. [L-598209]

■కర్నూలు చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌లో పని చేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్, ఎలక్ట్రీషియన్ మరియు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 99633 88805. [L-598043]

■సేల్స్ మేనేజర్స్ మరియు అకౌంట్స్ మేనేజర్ కావలెను. ప్రముఖ షాపింగ్ మాల్ డ్రస్ సర్కిల్, అబ్దుల్లాఖాన్ ఎస్టేట్, కర్నూలు నందు పని చేయుటకు సేల్స్ మేనేజర్స్ (అర్హత: MBA) మరియు అకౌంట్స్ మేనేజర్ (అర్హత:B.Com Tally) కావలెను. ఆసక్తిగలవారు సోమవారము, 14-08-2017, ఉదయం 10:30 గం॥లకు షాపింగ్ మాల్ నందు సంప్రదించగలరు. [L-598072]

■విలేకరులు కావలెను. త్వరలో ప్రారంభం కానున్న పబ్లిక్ వాయిస్ దినపత్రికకు అన్ని మండలాలకు విలేకరులు, యాడ్ సిబ్బంది కావలెను. 94901 97028, 70364 21970. [L-598128]

■కర్నూలులోని ప్రముఖ ఫ్యామిలీ డాబా కొరకు అనుభవం కల్గిన వంట మాస్టర్లు, సప్లయర్స్ కావలెను. సంప్ర: 73968 30944. [L-598053]

■K.G.R డెవలపర్స్‌లో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- లు మరియు ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 93918 50683, క్రొత్త బస్టాండ్ దగ్గర, కర్నూలు. [L-197]

■Financial Consultant గా మీ ఖాళీ సమయంలో పని చేస్తూ నెలకు 25 వేలు సంపాదించే ఉద్యోగ అవకాశం కలదు. మహిళలు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయీస్, పోస్టల్, చిట్ ఏజెంట్లు సంప్ర: సుమన్ - 73964 54565, 83099 36583. [L-597193]

■కర్నూలు రెయిన్‌బో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, జోహరాపురం రోడ్డు నందు గైనకాలజీ, ప్రసూతి విభాగం, ఆపరేషన్ థియేటర్‌లో పని చేయుటకు అనుభవం వున్న స్టాఫ్ నర్సులు కావలెను. సంప్ర: ఆజాం - 72077 20001, 79892 57240. [L-598027]

■కర్నూలు, హైదరాబాద్‌లో పని చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్టు, ఎగ్జిక్యూటివ్స్, సూపర్‌వైజర్స్, స్త్రీ/పు లు కావలెను. సంప్ర: కర్నూలు - 97010 32171, 90307 73663. [L-597094]

■కర్నూలు పట్టణం నందు ప్రముఖ సంస్థలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, వార్డు బాయ్స్, ఆయాలు కావలెను. వయస్సు: 25-45 సం॥. సెల్: 99493 23299. [L-598147]

■ప్రముఖ లేపాక్షి బ్రాండ్ అగర్‌బత్తీలు సేల్ చేయుటకు జిల్లాల వారీగా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. Email: lepakshiknl2017@gmail.com. సంప్ర: కర్నూలు. 86393 94646. [L-597243]

■Wanted Teachers to Teach English & Maths for Lowyer Classess. Cont: Sri Medha Vidyalaya, Govardhan Nagar, Kallur Estate, KNL - 94928 51956, 70139 45358. [L-598075]

■Wanted Office Admin. (MBA), BDM (MBA/Degree) Telecallers, Office Staff (Inter / / Degree). Launguages: Telugu, Hindi, English. Cont: GR POLYPLY. 99859 46446. [L-598150]

■Madina EM School. Wanted Lady Teachers to teach English, Science, Telugu, Hindi. Contact : Balaji Nagar, Kurnool. Cell : 73066 67951 [L-598143]

■Wanted Exp. (5 Yrs) EM Teahcers to Teach 6th to 10th Tel., Eng., Biology & Social. KVR High School, Vaddageri, KNL - 91333 45191, 91337 37711. [L-598065]

■Wanted English Medium Lady Teachers for UKG, Cont: Adithya School, Kallur, Kurnool. Contact Cell : 94901 30596. [L-598071]

■Wanted Lab Technicians, Acountant, Pharmasists to Work at AAYUSHMAN Hospital, Venkata Ramana Colony, Kurnool, Call: 76759 33408, S.M.S - 99492 01976. [L-598051]

■ TVS Finance New/Used Cars, Wanted Executives in Ananthpur & Kurnool Contact: 9885404222 [T-2201]

■Walk-in Job Interviews on SOLAR POWER TECHNOLOGY for ITI, Diploma, Degree, Engineering candidates. Eligibility: All WORK STREAM of 2015, 2016 and 2017 Pass outs. Date: 13 and 14th August 2017. Time: 9AM - 5PM Venue: Sign Regency Hotel OPP MARKET YARD , NEAR NEW RTC BUSSTAND, KURNOOL, 518002 [G-281]

■ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నందు పని చేయుటకు జిల్లా మొత్తం నియోజకవర్గాల వారిగా కో- ఆర్డినేటర్స్ కావలెను. Qul: 10th to డిగ్రీ. 95423 86920, 88865 57366 [G-550594]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ పెద్దవారికి సేవ చేయుటకు యువతి యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం+వసతి. సంప్ర: H.No: 30-642/4/1A, ECIL, HYD. 9502192727 / 9000165899 [HA-16005]

■నెల్లూరు, హైద్రాబాద్ వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్, భార్యభర్తలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 95424 45666. [NA-7130]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సంప్రదాయం గురించి మాట్లాడే అర్హత టీడీపీకి లేదు



మాట్లాడుతున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

నంద్యాలఅర్బన్: విలువల గురించి, నైతికత, సంప్రదాయం గురించి మాట్లాడే అర్హత టీడీపీకి లేదని కడప ఎంపీ అవినాష్ రెడ్డి విమర్శించారు. స్థానిక శిల్పా సేవా సమితి కార్యాలయంలో శనివారం పట్టణంలోని 1వ వార్డు, పీవీ నగర్, అరుంధతి నగర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో గెలిచి పార్టీ ఫిరాయించిన తర్వాత మృతి చెందిన భూమా నాగిరెడ్డి కుటుంబంలోని వ్యక్తులకు టీడీపీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎలా ఇవ్వాలో అది ఏ పార్టీ సంప్రదాయమో ప్రభుత్వ పెద్దలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో 18మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన ఘనత వైఎస్సార్‌సీపీకి ఉందన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిని రాజీనామా చేయించి పార్టీలోకి చేర్చుకున్న సంఘటన గుర్తు లేదా అంటూ ప్రశ్నించారు. 21మంది ఎమ్మెల్యేలను టీడీపీలోకి చేర్చుకొని వారికి పదవులు ఇచ్చి గౌరవించడాన్ని ఏమంటారని నిలదీశారు. రాజకీయాల్లో విలువలు ముఖ్యమని, విలువలకు తిలోదకాలు ఇస్తే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నంద్యాల ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీపై ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదని ఉప ఎన్నికలో శిల్పా గెలుపు తథ్యమన్నారు.

విద్యార్హత సర్టిఫికెట్లు సమర్పించండి

- నాన్ ఐసీఏఆర్ వ్యవసాయాధికారులకు జేడీఏ ఆదేశం
- త్రిసభ్య కమిటీ పరిశీలనకు పంపుతామని వెల్లడి

కర్నూలు(అగ్రికల్చర్): ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్(ఐసీఏఆర్) గుర్తింపు లేని కళాశాలల్లో అగ్రికల్చర్ బీఎస్సీ కోర్సు చేసిన వ్యవసాయాధికారులు తమ సర్టిఫికెట్‌లను తమ కార్యాలయంలో సమర్పించాలని జేడీఏ ఉమామహేశ్వరమ్మ ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నంలోగా సర్టిఫికెట్లు సమర్పిస్తే పరిశీలన నిమిత్తం వాటిని త్రీమెన్ కమిటీకి పంపుతామని ఆమె శనివారం వెల్లడించారు. 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎంఎస్ నెంబరు -16 ప్రకారం ఐసీఏఆర్ గుర్తింపు లేని కళాశాలలు జారీ చేసిన సర్టిఫికెట్లు చెల్లవని ప్రకటించింది. ఈ క్రమంలో కొన్నేళ్లుగా ఐసీఏఆర్, నాన్ ఐసీఏఆర్ సర్టిఫికెట్‌లతో ఉద్యోగాలు చేస్తున్న వారి మధ్య వివాదం నడుస్తోంది. అయితే ఇటీవల ప్రభుత్వం ఐసీఏఆర్ గుర్తింపు ప్రమాణికం కాదని ప్రకటిస్తూ జీఓ నెంబరు -64 జారీ చేసింది. ఈ జీఓకు వ్యతిరేకంగా వ్యవసాయ కళాశాల్లో అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. అందులో భాగంగా తరగతులు బహిష్కరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఐసీఏఆర్ గుర్తింపులేని కళాశాలల్లో చదివి వ్యవసాయాధికారులుగా పనిచేస్తున్న వారు జిల్లాలో 35 మంది వరకు ఉన్నారు. వీరిలో ఇప్పటి వరకు 10 మంది తమ సర్టిఫికెట్‌లను జేడీఏ కార్యాలయంలో సమర్పించారు. మిగిలిన వారు కూడా వెంటనే అందజేయాలని జేడీఏ ఆదేశించారు.

ఉపాధికి పంచాయతీ తీర్మానమే కీలకం



మాట్లాడుతున్న ఏపీడీ నాగరాఘవేంద్ర

దేవనకొండ : గ్రామాల్లో ఉపాధి పనుల నిర్వహణకు పంచాయతీ తీర్మానం కీలకమని ఏపీడీ నాగరాఘవేంద్ర అన్నారు. దేవనకొండ సీఎల్ ఆర్ సీలో శనివారం ఏర్పాటు చేసిన క్లస్టర్ స్థాయి(8 మండలాలకు చెందిన ఎంపీడీఓలు, ఏపీఓ, ఎఫ్‌ఏ, టీఏ) ఒక్కరోజు శిక్షణలో వర్క్‌ఫైల్, కేస్ రికార్డు, పనివారి నివేదికపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఉపాధి పనులు సక్రమంగా జరగ డం లేదని ఫిర్యాదులు అందుతున్నా యన్నా రు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీఓలు గ్రామాల్లో పర్యటించి రైతులు, కూలీలు ఉపాధి పనుల్లో పాల్గొనేలా చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో డోన్ ఏపీడీ పద్మావతి, దేవనకొండ ఎంపీడీఓ మహబూబ్‌బాషా, క్లస్టర్ కోర్సు డైరెక్టర్ సుజాత, రిసోర్స్ పర్సన్ మద్దిలేటి, ఏపీఓలు పాల్గొన్నారు.

ఈ రోజు

గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సమావేశం

కర్నూలు (టౌన్): గణేష్ ఉత్సవాలపై చర్చించేందుకు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వ హిస్తున్నట్లు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సంఘటన కార్యదర్శి కాళింగి నరసింహావర్మ తెలిపారు. నగరంలోని స్థానిక కె.సి. కెనాల్ వినాయక్ ఘాట్ వద్ద ఉన్న గణేష్ మందిరంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరిగేఈ ఈసమావేశంలో స్థానిక కమిటీల నాయకులు హాజరుకావాలని కోరారు.

నగరంలో విద్యుత్ కోతలు

కర్నూలు(రాజ్‌విహార్): కర్నూలు నగరంలోని రెండు సబ్ డివిజన్ల పరిధిలోని 33/11కేవీ పవర్ హౌస్, పోలీస్ క్వార్టర్స్, ప్రభుత్వ ఆసుప త్రి, ఎస్‌ఏపీ క్యాంప్, రేడియో స్టేషన్, మామిదాలపాడు, సంతోష్‌నగర్, జోహ రాపురం, శరీన్ నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, వార్త ఏరియా సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు జరుగను న్నాయి. దీంతో ఆయా సబ్‌స్టేషన్ల ద్వారా సర ఫరా అందించే కాలనీల్లో సాధారణంగా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత సరఫరా నిలిపివేయనున్నట్లు కర్నూలు ఇన్‌చార్జ్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ తిరుపతి రావు, కర్నూలు టౌన్ ఏడీ ఈలు–1, 2 టీఎన్ ప్రసాద్, జి. రంగస్వామి తెలిపారు. ఈఅసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల శుద్ధి

కర్నూలు(న్యూసిటీ): తిరుమల తిరుపతి దేవ స్థానం ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 54 దేవాలయాలను శుద్ధి చేస్తున్నామని హిందు ధర్మ ప్రచార పరిషత్ కార్య ధ్యక్షుడు మల్లు వెంకటరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కుమ్మరి వీధిలోని రాంబొట్ల దేవాలయాన్ని, పరిసరాలను భక్తులు శుద్ధి చేశారు. అనంతరం సీతా రామచంద్రస్వామికి పూజలు నిర్వహించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 2629	రూ. 4810
ఉల్లి	రూ. 900	రూ. 2200
శనగలు	రూ. 4139	రూ. 4189

ఫోన్ నం : 257204, 257661

కూరగాయల ధరలు

టమాట రూ.40, వంకాయ రూ.30–34, బెండ కాయలు రూ.14, పచ్చిమిర్చి రూ.28–34, కాకర కాయలు రూ.18, బీరకాయలు రూ.14, క్యాలీఫ్ల వర్ రూ.40, క్యారెట్ రూ.66, క్యాబేజీ రూ.24, బీన్స్ రూ.50, దొండకాయలు రూ.12, ఆలుగడ్డలు రూ.20, ఉల్లిగడ్డలు రూ.20–24, చౌకాయలు రూ.18, బుడంకాయలు రూ.14, సొరకాయలు రూ.10, దోసకాయలు రూ.14, చిక్కుడు రూ.34, బీట్‌రూట్ రూ.40, ముల్లంగి గడ్డలు రూ.20, అల్లం రూ.60, క్యాప్సికం రూ.46, తమలపాకు లు(సట్ట) రూ.35, కరివేపాకు రూ.40, నిమ్మకాయ లు(డజన్) రూ.18–24, మునగకాయ (ఒక టి)రూ.4



కట్టమంచిస్కూల్‌లో ఉట్టి కొడుతున్న చిన్నికృష్ణులు



శ్రీలక్ష్మి పాఠశాలలో..వివిధ వేషధారణలో చిన్నారులు

ఆబాలగోపాలం..



కట్టమంచిస్కూల్‌లో..కోలాటం ఆడుతున్న చిన్నారులు

నగరంలోని విద్యాసంస్థల్లో ముందుగానే శ్రీకృష్ణాష్టమి సందడి నెలకొంది. చిన్నారులు కోలాటాలు, నృత్యాలతో అల రించారు. ఉట్టికొట్టేందుకు పోటీపడ్డారు. కృష్ణాష్టమి పండగ విశిష్టతను విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కట్టమంచి రామలింగారెడ్డి, వెంకటరమణ కాలనీలోని శ్రీలక్ష్మి, శ్రీరాంనగర్, భాస్కర్‌నగర్‌లోని శ్రీచైతన్య తదితర పాఠశాలల్లో విద్యార్థులు చిట్టి పొట్టి కిట్టయ్యలు..గోపికల వేషధారణలో శనివారం ఇలా అలరించారు. – కర్నూలు సిటీ:

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

కర్నూలు (టౌన్): తెలంగాణ రాష్ట్రం తరహాలోనే ఏపీలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బి. క్యాంపులోని నేషనల్ ఐటీఐ కళాశాల ఆవరణలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా చైర్మన్ శరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో 1104 యూనియన్, ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్, బీసీ ఎంప్లాయిస్ యూనియన్, ఇంజినీర్స్ అసోసియేషన్, బహుజన సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20,907 మంది విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులను సంస్థలో విలీనం చేశారన్నారు. అయితే మన రాష్ట్రంలో ప్రభుత్వం నాన్చుడు విధానాన్ని అవలంబిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆమరణ నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ యూనియన్లకు చెందిన నాయకులు రామరాజు, బెళగల్ హుస్సేన్, మల్లిఖార్జున, ఉసేనయ్య, దేవసహాయం తదిత రులు పాల్గొన్నారు.



అభివాదం తెలుపుతున్న వివిధ విద్యుత్ సంఘాల నాయకులు

భాష్యంలో వెల్‌కం పార్టీ

కర్నూలు సిటీ: స్థానిక డాక్టర్స్ కాలనీలోని భాష్యం స్కూల్ లో శనివారం వెల్‌కంపార్టీని ఘనంగా నిర్వహించారు. కల్లూరు మండల విద్యాధికారి శ్రీరాములు ఈ కార్యక్రమా నికి అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విలువల తో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. కొత్తగా స్కూళ్లలో చేరిన వారితో తోటి విద్యార్థు లు స్నేహంగా మెలగాలని ఆయన సూచించారు. అనం తరం ఆ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడారు. ఆ తరువాత ఎంఈఓ ను సన్మానించారు. లిటిల్ చాంప్స్ ఇన్ చార్జ్ మాధవీలత, వరలక్ష్మి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంఈఓను సన్మా నిస్తున్న భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్

ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



చిరువ్యాపారులతో సమావేశమైన డాక్టర్ చంద్రశేఖర్

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్య శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత చిరు వ్యాపారులపై కూడా ఉందని ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన ఆసుపత్రి బయట ఉన్న చిరువ్యాపారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా హోటల్ నిర్వాహకులు, ఇతర చిరువ్యాపారాల ద్వారా వ్యర్థాలన్నీ ఆసుపత్రి ప్రధాన ద్వారం, మురుగుకాలువల్లో పేరుకుపోతున్నాయని, దీంతో ఆసుపత్రి అపరిశుభ్రంగా కనిపిస్తోందన్నారు. ఇకపై అలా గాకుండా చిరువ్యాపారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో ఇన్ చార్జి సీఎస్‌ఆర్‌ఎంవో డాక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

– ఏఐఎస్‌ఎఫ్ జాతీయ మాజీ కార్యదర్శి లెనిన్‌బాబు

కల్లూరు (రూరల్): విద్య కాషాయికరణ, ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐఎస్‌ఎఫ్ జాతీయ మాజీ కార్యదర్శి లెనిన్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం ఏఐఎస్‌ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీపీఐ కార్యా లయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏఐఎస్‌ఎఫ్ పతాకాన్ని ఆవిష్క రించారు. అనంతరం బీ క్యాంప్ బాలికల కళాశాలలో, సీపీఐ కార్యాలయంలో ఆ విద్యార్థిసంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగం నిర్వీర్యమవుతుందన్నారు. విద్యార్థులందరికీ కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో కొచ్చిన టీడీపీ ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలు, ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేస్తుందని విమర్శించారు. ఈ కార్య క్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సోమన్న, నగర అధ్యక్షుడు ప్రతాప్, నాయకు లు శరత్, భరత్, రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులను సీఎం చిత్రహింసలకు గురి చేస్తున్నారు

కల్లూరు (రూరల్): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్మికులను చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఏపీ బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.అబ్దుల్ రహి మాన్ అన్నారు. శనివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను చంద్రన్న బీమా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20న డోన్‌లో మహాసభలు నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయ ప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, భవన నిర్మా ణ కార్మిక సంఘం నగర కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్.అబ్దుల్ రహిమాన్

సాక్షి
కర్నూలు | ఆదివారం | ఆగస్టు | 13 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Material, Solved Papers & Online Tests
→ Second Phase Web Counseling for MBBS/BDS Courses at KNRUHS
→ UIIC Assistants Notification Details, Material, & Online Tests

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజెనిస్

2. భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3. అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4. 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5. దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6. ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7. 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) ప్రైవేటీకావు

8. రాజకీయ పార్టీలు జారీ చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9. ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

10. యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

11. 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

12. ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

13. పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

14. కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

15. 'బఫర్ స్టేట్' అంటే..?
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

16. రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

17. ఫ్రెంచ్ భాషా పదం 'లేజాఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

18. 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

19. దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

20. 'అసైలమ్' అంటే..?
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

21. ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ -20(2) పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

22. ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

23. లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

24. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

25. ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

26. అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' (Aristocracy) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

27. ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

28. భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

29. ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్
4) హెన్రీ -XVI క్లాస్

30. రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

31. 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

32. 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

33. రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

34. ఆర్టికల్ - 123 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

35. న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) ఆల్ట్రా వైరస్

36. 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

37. శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

38. ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ నియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

39. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

40. 'ఫిలిబస్టర్' అంటే?
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

41. పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

42. 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురేటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

43. 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

44. 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (Iron curtain) ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

45. 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

46. అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతి కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

47. 'రాజ్యాంగబద్ధతావాదా'నికి (Constitutionalism) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

48. 'పునరాయనం' (రీకాల్) అంటే?
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

49. 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనే ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

50. 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

కర్నూలు । ఆదివారం । ఆగస్టు । 13 । 2017 సాక్షి

2017 ICC Women's World Cup Winner?

N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks
&
Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1

- వర్షాలు లేకపోతే నీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తప్పవు
- బక్రీద్ కూడా నిమజ్జనం రోజే వచ్చే అవకాశం
- మతసామరస్యాన్ని చాటుదాం
- కలెక్టర్ ఎస్.సత్యనారాయణ

గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహిద్దాం



మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్. సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్):

నగరంలో సెప్టంబర్ 2 న జరిగే గణేష్ నిమజ్జనోత్సవాన్ని అధికారులు, ఉత్సవ కేంద్ర కమిటీ సభ్యులు సమన్వయంతో ప్రశాంత వాతవరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ సూచించారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడా ది నిమజ్జనం సందర్భంగా ఉత్పన్నమైన పరి ణామాలు ఈ ఏడాది పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జనం, బక్రీద్ పండుగ ఒకే రోజు వచ్చే అవకాశం ఉందని, అయినప్పటికీ రెండు పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని కర్నూలు మతసామరస్యానికి మారుపేరని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల నుంచి నిమజ్జనం, బక్రీద్ ఒకే రోజు వచ్చినా మతసామరస్యాన్ని పాటించారని, ఈ సారి కూడా ఆదే తరహాలో నిర్వహించాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల వల్ల సుంకేసుల రిజర్వాయర్‌లో నీరు లేదని, నిమజ్జనం నాటికి వర్షాలు పడి నీరు వస్తే సమస్య ఉండదన్నారు. లేకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని చెప్పారు. గణేష్ విగ్రహాలను నిర్ధారించిన రూట్ల లోనే వెళ్లేలా చూడాలన్నారు. నిమజ్జనం జరిగే కేసీ కెనాల్‌తోపాటు నగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. నిమజ్జనం రోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, గణేష్ విగ్రహాలు వెళ్లే దారుల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడకుండా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాల దగ్గర, నిమజ్జనం రోజు శబ్ధ కాలుష్యం లేకుండా చూడాలన్నారు. నిమజ్జనం రోజు మద్యం షాపులను మూసివేయాలని, మద్యం సేవించి వేడుకల్లో పాల్గొనకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని డీఎస్పీ రమణమూర్తికి సూచించారు. గణేష్ మహోత్సవ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రంగస్వామి మాట్లాడుతూ 400 కేవీ క్రేన్‌లు నాలుగు ఏర్పాటు చేయాలని, కండీషన్ కలిగిన వాటిని సిద్ధం చేయాలని కోరారు. సమావేశంలో జేసీ–2 రామస్వామి, డీఆర్‌ఓ గంగాధర్ గౌడు, గణేష్ మహోత్సవ కేంద్ర కమిటీ సభ్యులు కిష్టన్న, బాలసుబ్రమణ్యం,కాళింగి నరసింహ వర్మ, సందడి మహేష్, అధికారులు పాల్గొన్నారు.


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.



ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా




లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాత్ర జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.

కనుక్కోండి జవాబు: 3





గుర్తించండి


కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant




d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి





యాళ్లూరులో..పూలు చల్లుతూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం



గోస్పాడులో..దివ్యాంగుడిని పలకరిస్తూ..



కృష్ణాపురం రోడ్‌షోలో.. ఫ్యాన్ గుర్తును చూపిస్తూ..



నీవే రక్ష..అన్నకు రాఖీ కడుతున్న చెల్లెమ్మలు



శ్రీనివాసపురం గ్రామంలో ఘనస్వాగతం



గోస్పాడులో.. బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థినుల వినతి

అన్నదాతకు ఆత్మీయ భరోసా



జనసంద్రం: యాళ్లూరు రోడ్‌షోకు హాజరైన జన సందోహంలో ఓ భాగం



మహిళా కూలీలకు ఆత్మీయ పలకరింపు



మున్సిపల్ కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ..



గోస్పాడు బహిరంగ సభకు హాజరైè మహిళలు



అన్నను చూసిన ఆనందంలో..



ఆనంద కెరటం.. అభిమాన నేతను చూసిన సంతోషంలో ప్రజలు



నూతనోత్తేజం.. అభివాదం చేస్తున్న వైఎస్ జగన్, కరచాలనం కోసం ఎగబడుతున్న యువత



బాబువన్నీ మోసాలే.. టీడీపీ హామీలు అమలు కాలేదని చేతులూపుతున్న కృష్ణాపురం వాసులు



గోస్పాడులో బురద గుంతను దాటుకుంటూ..



అన్నతో సెల్ఫీ



కూలీల సమస్యలు తెలుసుకుంటూ..



ఒంటివెలగల.. రోడ్‌షోలో అభివాదం

అవ్వా ఆరోగ్యం ఎలా ఉంది..అన్నా ఏ పంట వేశారు.. ఎంత రేటు ఉంది..చెల్లమ్మా క్షేమమేనా..అమ్మా బాగున్నారా.. అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ..వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాల్గో రోజూ శనివారం గోస్పాడు మండలంలో రోడ్‌షో కొనసాగించారు. ఒంటివెలగల, గోస్పాడు, శ్రీనివాసపురం, యాళ్లూరు, ఎం.కృష్ణాపురం గ్రామాల్లో జననేతకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రహదారుల వెంట పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. పొలాల్లో పనిచేస్తున్న మహిళా కూలీలు సైతం అభిమాన నేతను చూసేందుకు పరుగు పరుగున రోడ్లపైకి వచ్చారు. ప్రతిపక్ష నేతతో కరచాలనం చేసేందుకు యువకులు పోటీ పడ్డారు. శ్రీనివాసపురం గ్రామంలో కాడి పట్టి అన్నదాతకు జననేత ఆత్మీయ భరోసా ఇచ్చారు. సీఎం చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దని.. ఉపఎన్నికలో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. - గోస్పాడు



పార్టీ జెండాతో రోడ్‌షోకు వస్తున్న వృద్ధురాలు



చేయూత..కృష్ణాపురం రోడ్‌షోలో నిలబడలేక వణుకుతున్న అవ్వకు అసరా నిస్తున్న జననేత



తాతా..బాగున్నావా: యాళ్లూరు రోడ్‌షోలో వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తూ..